01ATP30_01ATP30.qxd 30-11-2024 PM 11:05 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 01 డిసెంబర్ 2024 పేజీలు : 04

ఉదారంగా నిధులు ఇచ్చి ఆదుకోండి

ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

గ్రామసభలో ముఖ్యమంత్రికి విన్నవించుకుంటున్న ప్రభుత్వ విప్ కాలవ

రాయదుర్గం, నవంబర్ 30 ప్రభాతవార్త

నియోజకవర్గంలోని బొమ్మనహాళ్ మండలంలోని నేమకల్లు గ్రామంలో శనివారం శ్రీ ఆంజినేయస్వామి దేవాలయం ఎదురుగా ఏర్పాటు చేసిన ప్రజా వేధిక-పేదల సేవలో కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, ఎంపి అంభికా లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్.వి. లబ్దిదారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో బొమ్మనహాళ్ మండలంలోని నేమకల్లు గ్రామానికి ఇంతవరకు ఎవరూ హాజరు కాలేదని, అలా వచ్చిన మొట్టమొదటి ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడే అన్నారు. తమ ప్రాంతానికి ఉదారంగా నిధులు ఇచ్చి ఆదుకోవాలని ముఖ్యమంత్రిని కోరారు. రాష్ట్ర ముఖ్యమంనరతి ఇక్కడికి రావడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. నేమకల్లు-ఉంతకల్లు రిజర్వాయర్ చేపట్టాలన్నదే ఇక్కడ ప్రజలందరి ఆశ అన్నారు. తుంగభద్ర ఎగువ కాలువ ఆదునీకరణ పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయని, వాటిని పూర్తి చేయాలని కోరారు. హంద్రీనివా పథకం 36ఎ ప్యాకేజీలో భాగంగా నిర్మించ తలపెట్టిన మాల్యం, ఆవులదట్ల బ్రాంచ్ కాలువ పనులను చేపట్టాలని, అది పూర్తి అయితే బిటిపికి నీరు వస్తుందన్నారు. కణేకల్లు, బొమ్మనహాళ్ మండలాల్లో సుమారు 20వేల ఎకరాల్లో ఇసుక మేటలు, దిబ్బలు, విస్తరించి ఉన్నాయని, ప్రతియేటా సుమారుఉ అర్ధ కొలోమీటరు మేర వీటి విస్తీర్ణం పెరుగుతోందని, ఎడారి నివారణకు గతంలో మీరు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కొంత ప్రయత్నం జరిగిందని, శరవేగంగా విస్తరిస్తున్న ఎడారీకీరణను అరికట్టడానికి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బొమ్మనహాళ్ మండలంలో ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల లేదని, ఇక్కడ బీసీ బాలుర ఆశ్రమ పాఠశాలను మంజూరు చేయాలని, తమ ప్రాంతంలో పీహెచ్సీ ఏర్పాటు చేయాలని, శ్రీ ఆంజినేయస్వామి దేవాలయానికి రూ.3.75కోట్లు మంజూరు చేయాలని కోరారు. ఈ ప్రాంతంలో సీసీరోడ్లు, డ్రైన్స్ నిర్మాణానికి రూ.5కోట్లు మంజూరు చేయాలని కోరారు.

రాయదుర్గంకు వరాల జల్లు

- రాయలసీమను రతనాల సీమగా మారుస్తాం. అనంతపురం అంటే ఎనలేని అభిమానం.
- అందులో రాయదుర్గం అంటే మరింత అభిమానం.. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

ప్రజావేదికలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు.

విద్యార్థులతో ముచ్చటిస్తున్న ముఖ్యమంత్రి

గ్రామంలో తిరుగుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

రాయదుర్గం, నవంబర్ 30 ప్రభాతవార్త:

దేశంలోనే అత్యంత వెనుకబడిన రాయలసీమ అందులో అనంతపురంజిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధిచేసి ఇక్కడ ప్రజల జీవితాల్లో వెలుగు నింపే బాధ్యత నాది అని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారు. శనివారం రాయదుర్గం నియోజకవర్గంలోని బొమ్మనహాళ్ మండలంలోని నేమకల్లు గ్రామంలో ప్రజా వేధిక, పేదల సేవ కార్యక్రమంలో మాట్లాడారు. అంతకు ముందు బళ్లారి జిల్లా తోరనగల్లు నుండి హెలిక్యాప్టర్ ద్వారా నేమకల్లు చేరుకున్నారు. అక్కడ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, ఎంపి అంభికా లక్ష్మీనారాయణలు, జిల్లా నాయకులు ఘనంగా స్వాగతం ఫలకారు. అక్కడి నుండి రోడ్డు మార్గం ద్వారా నేమకల్లు గ్రామానికి చేరుకొని మహాలక్ష్మి ఇంటిలో ఫించన్ పంపిణీ చేశారు. వారితో దాదాపు 10నిమిషాల పాటు మమేకమై వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. అనంతరం ఆంజినేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడే ఏర్పాటుచేసిన ప్రజావేదిక,పేదల సేవ వేధికలో మాట్లాడుతూ 64లక్షల మందికి ప్రతినెల క్రమం తప్పకుండా ఫెన్షన్ పంపిణీ చేస్తున్నట్లు, ఈ ఐదు నెలల్లో రూ.18వేల కోట్లు ఫించన్లు పంపిణీ చేశామన్నారు. రాయదుర్గాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని, హంద్రీనివాకు రూ.4,500కోట్లు, జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.12,500కోట్లు మంజూరు చేసినట్లు, జీడిపల్లి నుండి బైరవాణి తిప్ప ప్రాజెక్టుకు కృష్ణాజలాల తరలింపు కోసం గతంలోనే రూ.962కోట్లు మంజూరుచేసి 35శాతం పనులు పూర్తి చేశామని, అర్ధాంతరంగా ఆగిన ఈ పనులను నేమకల్లు సాక్షిగా పూర్తి చేస్తామని మాట ఇచ్చారు. నేమకల్లు-ఉంతకల్లు గ్రామాల మధ్య ఐదు టిఎంసిల సామర్థ్యంతో ప్రతిపాదించిన ఉంతకల్లు రిజర్వాయర్‌కు నిధులు మంజూరు చేస్తామన్నారు. రాయదుర్గం ప్రాంతాన్ని ఎడారీకరణ కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. రాయదుర్గం మున్సిపాలిటి అభివృద్ధికి ప్రత్యేక నిధులు ఇచ్చి అందుకు తగ్గ కార్యాచరణ కూడా రూపొందిస్తామన్నారు. పీఎం సూర్యగర్ క్రింద ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సోలార్ ప్యాలన్స్ అందిస్తామన్నారు. ఫించన్ లబ్దిదారులు రెండు నెలలు గానీ ఫెన్షన్ తీసుకోకపోయినా మూడో నెలలో ఒకేసారి కలిపి తీసుకునే అవకాశం కల్పిస్తామన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం నాకు ఆత్మస్థైర్యాన్ని, శక్తిని, ధైర్యాన్ని తెలివితేటలు ఇవ్వమని, మీ ఊరి ఆంజినేయస్వామిని ప్రార్థిస్తున్నానన్నారు. పేదల పక్షాన ఉండాలని ఎప్పుడు నా ఆలోచన ఉందన్నారు. కష్టాల్లో ఉన్న వారికి పూర్తిగా అండగా ఉండాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఫించన్లను నెలకు రూ.3వేల నుండి రూ.4వేలకు పెంచి ఏప్రిల్, మే, జూన్ నెలల హరియర్స్‌తో కలిసి రూ.7వేలు అందించామన్నారు. ఇంత మంది పేదలకు ఫించన్లు ఇవ్వడం ద్వారా

మిగతా 4 లో...

పెద్ద కొడుకులా వచ్చావయ్యా..

ఆపాయ్యాంగా ముఖ్యమంత్రిని పలకరించిన అవ్వ...

ఆపాయ్యంగా ముఖ్యమంత్రిని పలకరిస్తున్న వృద్ధురాలు

రాయదుర్గం, నవంబర్ 30 ప్రభాతవార్త:

ఒక పెద్ద కొడుకుగా వచ్చినట్టుగా వచ్చావయ్యా అంటూ గ్రామంలోని ఓ అవ్వ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని ఆప్యాయంగా తాకుతూ నిండుగా నవ్వుతూ ఫలకరించింది. తల్లీ కొడుకుల అనుబంధాన్ని కళ్లారా చూసినట్టుగా పలువురి కన్నులకు కనువింధు కలిగింది. శనివారం నియోజకవర్గంలోని నేమకల్లు గ్రామంలో ఫించన్ లబ్దిదారులను కలిసి వారి సమస్యలను అడిగి ముఖ్యమంత్రి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆ అవ్వతో మాట్లాడుతూ వైసీపీ హయంలో ఫించనుదారులు కమిషన్ ఇచ్చుకోవాల్సి వచ్చేదని, ఇప్పుడు అలా ఎవరైనా డబ్బులు అడుగుతున్నారా అని చంద్రబాబు అడగ్గా అలాంటిది ఏదీ లేదని ఆ అవ్వ సమాదానం ఇచ్చింది. అనంతరం గ్రామంలోని పలు విషయాలను ఆ అవ్వతో ముఖ్యమంత్రి చర్చించారు.

రాష్ట్రంలో వక్ఫ్ ఆస్తులు 40 శాతం పైగా వివాదాల్లోనే ఉన్నాయి

- మళ్లీ వక్ఫ్ సవరణ చట్టం తీసుకొస్తే ఇంకా సమస్యలు
- ప్రభుత్వం ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి
- ముతవల్లిల అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె.ఎం.షకిల్ షఫి వెల్లడి

అనంతపురం, నవంబర్ 30 ప్రభాతవార్త బ్యూరో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వక్ఫ్ ఆస్తులు 40 నుంచి 50 శాతం వరకు కోర్టు కేసులు, లిటిగేషన్స్, భూ కబ్జా దారుల కబంధ హస్తాల్లో ఉన్నాయని ముతవల్లిల అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె.ఎం.షకిల్ షఫి ఆందోళన వ్యక్తం చేశారు. మళ్లీ ఇప్పుడు వక్ఫ్ సవరణ చట్టం తీసుకొచ్చి బిల్లు అమోద ముద్ర వేస్తే ముస్లిం మైనార్టీ వర్గాలకు మరిన్ని సమస్యలు వచ్చే అవకాశం ఉంది. వక్ఫ్ ఆస్తులను పరిరక్షించి ముస్లిం మైనార్టీ వర్గాలకు మేలు చేసే దిశలో పాలక ప్రభుత్వాలు చొరవ చూపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. శనివారం తనను కలిసిన విలేకర్లతో కెఎం.షకిల్ షఫి పలు విషయాలను ప్రస్తావించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వక్ఫ్‌బోర్డులో దాదాపు 300 దర్గాలు, మసీదులు, నమోదై ఉన్నాయన్నారు. వక్ఫ్ ఆస్తులు హైదరాబాద్ తర్వాత ఆంధ్రలో కర్నూలు జిల్లాలో ఎక్కువగా ఉన్నాయన్నారు. అయితే 40 నుంచి 50 శాతం వక్ఫ్ ఆస్తులు కోర్టు కేసులు, లిటిగేషన్స్‌లో ఉన్నాయన్నారు. వక్ఫ్ ట్రిబ్యూనల్‌ను ఆలస్యంగా ఏర్పాటు చేయడం, రాజకీయ జోక్యం ఎక్కువై ముతవల్లిలను మేనేజ్‌మెంట్ కమిటీలను మార్పు చేసుకుని పోవడం వల్ల వక్ఫ్ బోర్డు ఆస్తులను, ఆదాయాన్ని నిర్వీర్యం చేస్తూ వచ్చారన్నారు. ఈ నేపథ్యంలో ముతవల్లిల అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా తాను న్యాయస్థానాల తలుపులు తట్టి అనేక సమస్యలను పరిష్కరించాను. ఇంకా ఎన్నో పెండింగ్‌లో ఉన్నాయి. గళం విప్పిన వానిని గొంతునొక్కే పద్ధతిలో గతంలో రాజకీయ జోక్యంతో తీవ్ర నష్టం చేశారు. ఇప్పటికీ అదే పద్ధతి కొనసాగుతోందని ఆయన ఆవేదం వ్యక్తం చేశారు. దీనికితోడు ప్రస్తుతం వక్ఫ్ సవరణ చట్టం బిల్లును తీసుకురావాలని పాలక ప్రభుత్వం ఆలోచిస్తోంది. వక్ఫ్ సవరణ చట్టం బిల్లు ఆమోదం ముద్ర పొందితే వక్ఫ్ బోర్డు పరిధిలో ఉండి వివాదాలకు గురికాని 40 శాతం వక్ఫ్ ఆస్తులు వనరులను కూడా నష్టపోయే అవకాశం ఉందని ముస్లిం మైనార్టీ వర్గాల్లో అభిప్రాయం ఉందన్నారు. ప్రస్తుతం కేవలం కోర్టు ఆర్డర్లతోనే వక్ఫ్ పాలన జరుగుతోందన్నారు. వక్ఫ్ బోర్డు పరిధిలో దాదాపు 90 శాతం రెవెన్యూకు సంబంధించిన తగాదాలు, కబ్జా కాబడిన ఆస్తులు ఉన్నాయన్నారు. వాటిని తిరిగి వక్ఫ్‌బోర్డు పరిధిలోకి తీసుకురావాలనే ఆలోచన రాష్ట్ర ప్రభుత్వం చేయడం లేదని, కేవలం ముతవల్లిలను మార్పు చేయడం, కమిటీలను మార్పు చేయడం లాంటి చర్యలకే పరిమితం అయిందని, కెఎం.షకిల్ షఫి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ జోక్యం లేకుండా ముస్లిం వర్గాల నిర్ణయం ప్రకారమే వక్ఫ్‌బోర్డు చట్టాలకు అనుగుణంగా చర్యలు తీసుకునేందుకు అవకాశాలు కల్పిస్తే ముస్లిం మైనార్టీ వర్గాలకు మేలు చేసినట్లు అవుతుందని ఆయన అభిప్రాయ పడ్డారు. గతంలో వైసీపీ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇమాముల గౌరవ వేతనాన్ని ఏడు నెలలు పెండింగ్‌లో పెట్టి పోలింగ్ ముందు రోజుల్లో ఇచ్చిందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం కూడా ఇమాముల గౌరవ వేతనాన్ని ఏడు నెలలు దాకా పెండింగ్‌లో ఉంచిందని సాధ్యమైనంత త్వరగా ఇమాముల గౌరవ వేతనాన్ని ఇవ్వాలని ఆయన రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఇమాముల గౌరవ వేతనం ప్రతినెలా 4 కోట్లు ఉందని ఆయన ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. గతంలో విజయవాడలో భారీ వర్షాలు వచ్చి నష్టం జరిగినప్పుడు వరద బాధితులకు ముతవల్లిల అసోషియేషన్ రూ.7,86,000లను రాష్ట్రమంత్రి నారాలోకేష్‌కు అందజేసినట్లు ఆయన వెల్లడించారు. ముస్లిం మైనార్టీ వర్గాల అభ్యున్నతి కోసం వివాదాల్లో ఉన్న వక్ఫ్ ఆస్తులను పరిరక్షించే దిశలో రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

మాట్లాడుతున్న ముతవల్లిల అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె.ఎం.షకిల్ షఫి

ఉమ్మడి అనంతపురం జిల్లా అభివృద్ధిపై సీఎం ప్రత్యేక సమీక్ష

- సాగునీటి సౌకర్యాలు మెరుగుపరచాలని సీఎం ఆదేశాలు
- అధికారులు ఎమ్మెల్యేలకు పేరు వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు
- ఎమ్మెల్యేలు ఎక్కడ తప్పు చేయరాదని సీఎం హెచ్చరికలు

అనంతపురం, నవంబర్ 30, (ప్రభాతవార్త బ్యూరో)

రాష్ట్రస్థాయిలో డిసెంబర్ నెల సంబంధించి పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం మధ్యాహ్నం అనంతపురం జిల్లా బొమ్మనహాల్ మండలం నేమ కల్లులో ప్రారంభించారు. జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో జరిగిన భారీ బహిరంగ సభ లో సీఎం పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. సభ ముగిసిన తర్వాత ముందస్తు టూర్ ప్రోగ్రామ్ లో లేనప్పటికీ ఉమ్మడి అనంతపురం జిల్లాలో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి పనులపై జిల్లా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలతో హెలి పాడు వద్ద ప్రత్యేక సమావేశం నిర్వహించి సమీక్షించడం విశేషం. సమీక్ష ద్వారా పలు ఎమ్మెల్యేలు తమ ప్రాంతానికి చెందిన ముఖ్య సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లేందుకు అవకాశం ఏర్పడింది. సీఎంతో పాటు ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, మంత్రులు పయ్యావుల కేశవ్, సవితమ్మ తో పాటు జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర జిల్లా నాయకులు పాల్గొన్నారు.. ఈ సమీక్ష సమావేశానికి మీడియా పరిధిలో అనుమతించలేదు. ఈ సమీక్ష సమావేశంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో సాగునీటి సౌకర్యాలు ఇంకా ఎక్కువ చేయాలని, హార్టికల్చర్ హబ్ చేసేందుకు పండ్ల తోటల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని, సోలార్ పరిశ్రమలు ఇంకా ఎక్కువ ఏర్పాటు చేసేందుకు చర్యలు తగు తీసుకోవాలి అని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు ఇచ్చారు. హంద్రీ నీవా సుజల స్రవంతి పథకం పూర్తిచేసి చెరువులకు నీరు ఇచ్చే విషయాన్ని, ప్రధాన కాలువ వెడల్పు, లైనింగ్ పూర్తి చేసే విషయంలో కూడా సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఇదేవిధంగా జిల్లా అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు కూడా సీఎం ప్రస్తావించారు. అదే సమయంలో జిల్లాలో ఎమ్మెల్యేలకు ప్రజల్లో పేరు వచ్చే విధంగా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు ఇచ్చినట్లు తెలియ వచ్చింది.. అదే సమయంలో ఎమ్మెల్యేలు ఎంపీలు ఏక్కడ చెడ్డ పేరు రాకుండా చూసుకోవాలని, పార్టీకి, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చే విధంగా మెలగాలని సీఎం చంద్రబాబు నేతలకు దిశా నిర్దేశం చేసినట్లు తెలియ వచ్చింది.. ఈ సమీక్ష సమావేశంలో ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ, బికె పార్థసారథి, ఎమ్మెల్యేలు పరిటాల సునీత, కాలవ శ్రీనివాసులు, గుమ్మనూరు జయరాం, అమిలినేని సురేంద్రబాబు, దగ్గుబాటి వెంకటప్రసాద్, బండారు శ్రావణి, జెసి అస్మిత్ రెడ్డి,, కందికుంట వెంకటప్రసాద్, పల్లె సింధూర రెడ్డి, ఎమ్మెస్ రాజు తో పాటు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, మాజి ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి తదితరులు హాజరయ్యారు.. ఈ సమీక్ష సమావేశం ముగిసిన తర్వాత సీఎం చంద్రబాబు హెలికాప్టర్లో తిరుగు ప్రయాణం అయ్యారు..

సామాజిక పింఛన్ల పంపిణీతో సామాజిక న్యాయం

పెన్షన్లు పంపిణీ చేస్తున్న మంత్రి సవిత

పెనుకొండ నవంబర్ 30 ప్రభాతవార్త

ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో పెద్ద ఎత్తున సామాజిక పెన్షన్లు పంపిణీ చేయడంతో సామాజిక న్యాయం సిద్ధించిందని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ జోలి చేనేత శాఖామాత్యులు సవిత అన్నారు శనివారం పట్టణంలో దర్గాపేటలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా వృద్ధాప్య పెన్షన్లు 4000 రూపాయలు వికలాంగులకు 6000 రూపాయలు ఇవ్వడం జరుగుతున్నది అన్నారు వితంతులు వృద్ధులు ఒంటరి మహిళలు వికలాంగులుకు పెన్షన్ల వల్ల సామాజిక భద్రత లభించిందన్నారు కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు శ్రీరామ యాదవ్ త్రివేంద్ర శ్రీనివాసులు పాల్గొన్నారు.

మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్‌ను కలిసిన రాష్ట్ర మంత్రి సత్యకుమార్‌యాదవ్

మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్‌తో మాట్లాడుతున్న రాష్ట్ర మంత్రి

ధర్మవరం, నవంబర్ 30 ప్రభాతవార్త

విజయవాడలోని రాజ్‌భవన్‌లో శనివారం మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారితో కాసేపు మాట్లాడి శుభాకాంక్షలు తెలియజేశారు.

అనంత వెంకటరామిరెడ్డిపై వ్యక్తిగత దాడి అప్రజాస్వామికం

- జేసి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడింది పశు భాష
- స్పందించని కూటమి ప్రభుత్వం
- అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కె.వి.రమణ

వివరాలు 3లో...

మారుమోగిన అంజన్న నామస్మరణం

డి.హిరేహాళ్, నవంబర్ 30 ప్రభాతవార్త:

కార్తీక మాసం సందర్భంగా ఆంజనేయ స్వామి ఆలయంలో భక్తుల నోట ఆంజనేయ స్వామి నామస్మరణం మారుమోగింది. కార్తీక మాసం చివరి శనివారం డి.హిరేహాళ్ మండలవ మురిడి గ్రామంలో ప్రసిద్ధి చెందిన ఆంజనేయస్వామికి భక్తులు ప్రత్యేక కార్తీక పూజల వేడుకలు నిర్వహించారు. వేకువ జామునే ప్రధాన అర్చకులు రామాంజినేయులు మరో అర్చకులు పవన్ తో కలిసి మూల విరాట్ ఆంజనేయస్వామి వారి విగ్రహాన్ని శుభ్రపరిచి మూలవిరాట్ ను ప్రత్యేకంగా అలంకరించి సుప్రభాత సేవతో స్వామి వారి పూజలు ప్రారంభించారు. స్వామివారికి పుష్పాభిశేకం, కుంకుమార్చన, మహా మంగళహారతి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంచారు. భక్తులు స్వామివారి ఆలయ ప్రాంగణంలో కార్తీక జ్యోతులు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రదక్షిణలు అనంతరం అంజనాపుత్రుడికి మోక్కులు తీర్చుకున్నారు. నేటితో స్వామివారి ఆలయంలో కార్తీక మాసం వేడుకలు ముగియనుండడంతో భక్తులు వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కార్తీక మాసం ప్రత్యేక పూజలు చేయించారు. స్వామివారి కార్తీక మాసం పూజల్లో జిల్లాలోని పలు ప్రాంతాలతో పాటు సరిహద్దులో ఉన్న కర్ణాటక బళ్ళారి, గంగావతి, విజయనగరం, చిత్రదుర్గం, కొప్పళ జిల్లాల నుంచి భక్తులు పాల్గొన్నారు.

మహి మన్వితుడు బోరంపల్లి ఆంజినేయస్వామి

కళ్యాణదుర్గం రూరల్, నవంబర్ 30 ప్రభాతవార్త:

మండల పరిధిలోని బోరంపల్లి గ్రామంలో వెలసిన శ్రీ ఆంజినేయస్వామి భక్తుల కోర్కెలు తీర్చే దేవుడిగా విశేష పూజలు అందుకుంటూ విరుజల్లుతున్నారు. కార్తీక మాసంలో ఆంధ్ర, కర్ణాటక ప్రాంతం నుండి మొక్కుబడులు తీర్చుకునేందుకు భక్తులు విశేషంగా హాజరవుతూ ఉంటారన్నారు. సాధారణంగా ప్రతి శనివారం శ్రీ ఆంజినేయస్వామి తమలపాకుల పూలమాలతో దూప దీప పంచామృత నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అయితే కార్తీక మాసంలో ప్రత్యేకమైన పూజ కార్యక్రమాలతో భక్తులు విశేష పూజలు నిర్వహిస్తూ మొక్కుబడులు చెల్లించి పూజలు చేస్తూ ఉంటారు. బోరంపల్లి గ్రామంలో వలసిన శ్రీ ఆంజినేయస్వామి కోర్కెలు తీర్చే దేవుడిగా పేరుగాంచడంతో వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులు శ్రీ ఆంజినేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కుబడులు చెల్లిస్తూ ఉటారు. ఈ నేపథ్యంలో మహిమాన్వితుడైన శ్రీ ఆంజినేయస్వామి దేవాలయం వద్ద అన్నదాన ఇతర శుభకార్యములకు సంబంధించి ప్రత్యేక ఏర్పాటు చేసుకోవడానికి ఆలయ కమిటి వారు అన్ని సౌకర్యాలు కల్పించారు.

పేకాట రాయలు అరెస్టు రూ.10,150 నగదు స్వాధీనం-ఎస్సై గోపి

పేకాట ఆడుతున్న వారిని అరెస్టు చేసిన పోలీసులు

తనకల్లు, నవంబర్ 30 ప్రభాతవార్త: మండల పరిధి లోని వినుకవారిపల్లి గ్రామం వద్ద పేకాట ఆడుతున్న విషయం తెలుసుకున్న ఎస్సై గోపి వారి సిబ్బందితో కలిసి రైడ్ నిర్వహించారు, ఈ నేపథ్యంలో పేకాట ఆడుతున్న 9 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.10,150 స్వాధీనం చేసుకొని వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయడమైనది.

ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఒకరోజు ముందుగానే

తనకల్లు, నవంబర్ 30 ప్రభాతవార్త:

పెన్షన్లు అందిస్తున్న నాయకులు సచివాలయ ఉద్యోగులు

తనకల్లు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలోని ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఒక్కరోజు ముందుగానే అందించడం జరిగింది. ఈనెల డిసెంబర్ ఒకటో తేదీ ఆదివారం రావడంతో అందుకని నవంబర్ 30వ తేదీనే అందించడం జరిగింది అన్నారు, సచివాలయ సిబ్బందితో ఉదయం 6 నుండే పెన్షన్లు పంపిణీ అందించడం జరిగిందని పెన్షన్ దారులు తెలిపారు.

కె.టి.ఎస్‌లో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం

బహుమతులు ప్రధానం చేస్తున్న ప్రిన్సిపాల్

రాయదుర్గం రూరల్, నవంబర్ 30 ప్రభాతవార్త: స్థానిక కె.టి.ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగము మరియు రెడ్ రిబ్బన్ క్లబ్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ రఘురామ మూర్తి ప్రసంగిస్తూ రేపటి రోజున ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని ఈరోజు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకున్నామని, విద్యార్థిని, విద్యార్థులు ఎయిడ్స్ పై అవగాహన కలిగివుండాలనీ ఎయిడ్స్ వచ్చే కారణాలను తెలుసుకొని అది రాకుండా జాగ్రత్తలు పాటించాలని, వివాహానికి ముందు లైంగిక కార్యకలాపాలు ప్రమాదకరమని, విద్యార్థిని, విద్యార్థులు సరైన మార్గంలో ఉండాలని, అదే సందర్భంలో ఎయిడ్స్ గురించి ప్రజల్లో అవగాహన కలిగించి ఎయిడ్స్ రహిత భారత సమాజంలో భాగస్వాములు కావాలనని తెలిపారు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు మరియు ఎన్సిసి సిటిఓ కొరణ్ గారున్న మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు పరిశుభ్రతకి ప్రాధాన్యం ఇవ్వాలని, ఎయిడ్స్ వ్యాధి అంటువ్యాధి కాదని అది అంటించుకునే వ్యాధి అని ఎయిడ్స్ కి మందు లేదని నివారణ ఒక్కటే మార్గమని, ఇలాంటి జబ్బుల పట్ల అత్యంత జాగ్రత్తపరులై జీవించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలైన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో ఎన్సిసి సీటిఓ కిరణ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డి.నారాయణ, జి.కోదండరాములు, సి.దొడ్డ నాగప్ప, రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ బి.పాలరాజు అధ్యాపకులు బాబు, పరీషా ఫిర్దోస్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

పొద్దు పొడవక ముందే ఫించన్లు పంపిణీ

డి.హిరేహాళ్, నవంబర్ 30 ప్రభాతవార్త:

ఫించన్లు పంపిణీ చేస్తున్న కూటమి నాయకులు, సిబ్బంది

కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది ఇతర శాఖల సిబ్బందితో కలిసి పొద్దు పొడవక ముందే అవ్వతాతలకు, వికలాంగులకు ఫించన్లు పంపిణీ చేశారు. శనివారం డి.హీరేహాళ్ మండల కేంద్రంలోని బయటపేటలో సచివాలయ ఉద్యోగి చందన తెదేపా మాజీ వైస్ సర్పంచ్ ఆంజనేయులు, ఆ ఏరియా మైనారిటీ ఖాసింపీర్ తదితరులతో కలిసి ఇళ్ళ వద్దకే వెళ్ళి ఫించను సొమ్మును అర్హులకు అందించారు. ఈ నేపథ్యంలో సచివాలయ సిబ్బంది ఇతర శాఖల సిబ్బంది అందించిన అవ్వ తాతల వికలాంగుల జాబితా ప్రకారం ఫించన్లు పంచి లబ్దిదారును అప్యాయంగా పలకరించారు. ఒకటవ తేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగా ఫించన్లు పంపిణీ చేసినట్లు మండల పరిషత్ పాలనాధికారి బలరాం రావు తెలిపారు.

సీఎం వరాల జల్లుకు యువత దిల్ కుష్

రాయదుర్గం రూరల్, నవంబర్ 30 ప్రభాతవార్త:

స్టీల్ ప్లాంట్ సాధన కమిటీ అధ్యక్షులు బి.ఎం. నాదల్

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బొమ్మనహాల్ మండల పర్యటన సందర్భంగా రాయదుర్గం నియోజకవర్గం వర్గానికి బీటీపీ ప్రాజెక్టు, ఉంతకల్లు రిజర్వాయర్ నిర్మాణం చేపడతామన్నారు. అదేవిధంగా డి.హిరేహాళ్ మండలంలో ఉక్కు పరిశ్రమల ఏర్పాటుకు, స్లైజ్ క్లస్టర్ ఏర్పాటు, హంద్రీనీవా ఆధునికరణ పనులు, చేస్తామని రాయదుర్గం నియోజకవర్గం యువతల్లో, రైతుల్లో ఆనందం వ్యక్తం అయ్యిందని నాదల్ అన్నారు. నూతన బాలురు రెసిడెన్షియల్ పాఠశాల, ఆంజనేయ స్వామి గుడి గోపురం నిర్మాణానికి నిధులు ఇచ్చి నియోజకవర్గంలో రోడ్లు డ్రైన్ల నిర్మాణం చేపడతామని ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు చెరువుతో నియోజకవర్గం అభివృద్ధి వైపు వెళ్ళడం ముఖ్యమంత్రి పర్యటణ ప్రజల్లో దిల్ కుష్ అని స్టీల్ ప్లాంట్ సాధన కమిటీ బి.ఎం. నాదల్ తెలిపారు.

తెలుగుదేశం నాయకులచే పెన్షన్ పంపిణీ

కనేకల్లు, నవంబర్ 30 ప్రభాతవార్త:

పెన్షన్ పంపిణీ చేస్తున్న తెలుగుదేశం నాయకులు

శనివారం 30వ తేదీనే పెన్షన్లను తెలుగుదేశం పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బందిచే పంపిణీ చేశారు. ఆంధ్రప్రదేశ్ ఎన్డీఏ కూటమి అధికారం లోకి వచ్చిన తర్వాత పెన్షన్ పంపిణీని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. గత ప్రభుత్వానికి దీటుగా సచివాలయ సిబ్బందిచే మరియు ఎన్డీఏ కూటమి నాయకులచే వణికిస్తున్న చలిలో ఉదయం 5గంటలకే గడప ముందుకు వెళ్లి ఇంటి తలుపు తట్టి పెన్షన్ పంపిణీ చేస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న వాలంటరీ వ్యవస్థ ద్వారా ఈ పెన్షన్ పంపిణీ చేసేవారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత సచివాలయం సిబ్బంది చేసే వైసిపి ప్రభుత్వం వాలంటీరీ ద్వారా పెంచిన పంపిణీకి ఏమాత్రం తగ్గకుండా సచివాలయం సిబ్బందిచే పంపిణీ చేస్తున్నారు. శనివారం 30వ తేదీనే పెన్షన్ పంపిణీ చేసి అవ్వ, తాతల ముఖములో బోసి చిరునవ్వులను ఒకరోజు ముందుగానే వికసించాయి.

పండుగ వాతావరణంలా పింఛన్లు పంపిణీ

ముఖ్య మంత్రి చిత్ర పటానికి పాలాభిషేకం

బ్రహ్మ సముద్రం.నవంబర్ 30. ప్రభాతవార్త

పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న సర్పంచ్ వనిత

మండల పరిధి లోని సంతే కొండాపురం పంచాయతీ పరిధిలోని యస్ కోనాపురం గ్రామంలో సర్పంచ్ వనిత మల్లికార్జున ఆధ్వర్యంలో యన్ టి ఆర్ భరోసా పింఛన్ పంపిణీకార్య క్రమం పండుగ వాతావరణంలా నిర్వహించడం జరిగింది. తొలత సర్పంచ్, పింఛన్ లబ్ధిదారులు, టీడీపీ నాయకులు కలిసి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి చిత్రపటానికి పాలాభిషేకం చేసి, మిఠాయిలు పంచి పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనిత సర్వే అసిస్టెంట్ సంధ్య స్కూల్ కమిటీ చైర్మన్ సోమశేఖర్ డీలర్ నల్లమల్ల నాయకులు తిప్పేస్వామి, కరేగౌడ, నాగరాజు దండు కరేగౌడ దండు తిప్పేస్వామి, పెన్షన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

పింఛన్లను పంపిణీ చేసిన ఎంపిడిఓ

ఎన్టీఆర్ భరోసా పిఛన్లను పంపిణీ చేస్తున్న ఎంపిడిఓ

బెలుగుప్ప, నవంబర్ 30 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల పరిధిలో తగ్గపర్తి, రామసాగ్రం గ్రామాల్లో మండల పరిషత్ అధికారి లక్ష్మినారాయణ ఇంటింటికీ వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు.మండలంలో 5,718 పెన్షన్లకు గాను 5,390 పెన్షన్లను పంపిణీ చేశామని తెలిపారు. 94.26 శాతం పింఛన్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి శంకర్, సోబన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

పింఛన్లను పంపిణీ చేసిన టిడిపి నాయకులు

కుందుర్పి, నవంబర్ 30 ప్రభాతవార్త

పింఛన్లను పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

కుందుర్పి మండల పరిధిలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు శనివారం ఉదయం నుంచి జంబులగుంప గ్రామంలో ఇంటింటికీ వెళ్లి పింఛన్లు అందించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు జి.దనుంజయ, జంబులగుంపల టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు ఎన్.గిడ్డప్ప, టిడిపి ప్రధాన కార్యదర ఇశ ఎం.దుర్గేష్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వెట్టి హనుమంతరాయుడు, పంచాయితీ వార్డు మెంబర్లు భరత్‌కుమార్, ఉమాదుర్గేష్, పార్టీ సీనియర్ నాయకులు పోతయ్య, తిప్పేస్వామి యాదవ్, ఓబులేసు, పాలాక్షి, షఫీ, ఫీల్డ్ అసిస్టెంట్ మంజునాథ్, శ్రీరాములు, మురళీ తిప్పేస్వామి, ఈరనాయక్, రమేష , సికిందర్, విజయ్‌కుమార్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

గడప గడప వర్కుల రద్దుపై సంతకం ఎందుకు చేశారు

- వైసీపీ చైర్మన్ ను ప్రశ్నించిన వైసీపీ కౌన్సిలర్
- డీసెల్టింగ్ తో రూ.80 లక్షలు స్కాం

ప్రశ్నిస్తున్న వైసిపి కౌన్సిలర్ శివకుమార్

డీసెంట్ నోటీసిస్తున్న దృశ్యం

హిందూపురం నవంబర్ 30 ప్రభాతవార్త

ప్రజలకు కనీస వసతులైన రోడ్లు, డ్రైనేజీలు, నీటి సరఫరా చేయడం కోసం గత ప్రభుత్వ హయం లో గడప గడపకు కార్యక్రమం నందు గుర్తించి చేపట్టిన వర్కులను రద్దు చేస్తూ ప్రస్తుతం మున్సిపల్ ఏజెండాలో పెట్టారని దానిపై వైఎస్ఆర్ సీపీకి చెందిన చైర్మన్ గా ఎలా సంతకం చేస్తారు అంటూ బలరాంరెడ్డిని 33 వ వార్డు వైసిపి కౌన్సిలర్ శివకుమార్ ప్రశ్నించారు. శనివారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో శివకుమార్, ఆసిఫుల్లా మాట్లాడుతూ వర్షాకాలం ముందు పెట్టాల్సిన డీసెల్టింగ్(మురుగు కాలువలు శుభ్రం చేసే) ఇపుడు పెట్టారని.. ఇందుకోసం 80 లక్షల ఖర్చు అని చెప్పడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. ఇదో పెద్ద స్కాం అంటూ మండిపడ్డారు. ఎక్కడ డీసెల్టింగ్ జరిగిందో చూపాలంటూ సవాల్ చేశారు. ట్యాంకుల మరమ్మత్తులు, నేటి సరఫరా అంటూ రూ. 1.80 కోట్లు ఖర్చయిందని చెప్పడం హాస్యాస్పదమన్నారు. అవినీతిని ప్రశ్నిస్తారన్న భయంతో ప్రజా సమస్యలు చర్చించకుండానే అధికార పార్టీ కౌన్సిలర్లు కౌన్సిల్లో కేవలం 10 నిమిషాలు కూర్చుని వెళ్లిపోయారని ఘాటుగా విమర్శించారు. కౌన్సిలర్ నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ కోసం రూ. 450 కోట్లు ప్రతిపాదనలు పెట్టారని ఇది మున్సిపల్ ఖజానా నుంచి ఇన్నాల్మెంట్ రూపంలో కట్ చేస్తారా అంటూ ప్రశ్నించగా కమిషనర్ శ్రీనివాసులు స్పందించారు. పూర్తిగా కేంద్రమే నిధులు భరిస్తుందని హామీ ఇచ్చారు. చైర్మన్ ఛాంబర్ ను బలరాం రెడ్డికి ఇవ్వకుండా రిపేరీలు ఉన్నాయని సాకులు చెబుతున్నారని, మూడు గంటల్లో తాను రిపేరి చేయిస్తానని కౌన్సిలర్ రోషన్ అలీ చురకలు అంటించారు. అనంతరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెంది న వైస్ చైర్మన్ జాబివుల్లా, మద్దన జయప్ప, రామచంద్ర, షాజియా భాను తదితర 15 మంది కౌన్సిలర్లు, ముగ్గురు కో ఆప్షన్ సభ్యులు అజెండా లోని డీసెల్టింగ్ పనులతో పాటు 33, 34, 35, 36 అంశాలను రద్దు చేయాలని కలెక్టర్ కోరుతూ డీసెంట్ నోటీసును అందజేశారు.

రూ.700 కోట్ల పనులకు ప్రతిపాదనలు

- బాలయ్యకు థాంక్స్ చెప్పిన డిఇ రమేష్
- ప్రజా శ్రేయస్సే కర్తవ్యమన్న చైర్మన్

హిందూపురం నవంబర్ 30 ప్రభాతవార్త



చైర్మన్ కు బొకే ఇస్తున్న దృశ్యం

మాట్లాడుతున్న టిడిపి కౌన్సిలర్ రమేష్

ఎమ్మెల్యే బాలకృష్ణ సహకారంతో హిందూపురం మున్సిపల్ చరిత్రలో సుమారు 700 కోట్ల అభివృద్ధి పనులకు తొలిసారిగా ప్రతి పాదనలు తయారు చేసినట్లు మున్సిపల్ సీనియర్ కౌన్సిలర్ డి రమేష్ కుమార్, కౌన్సిలర్ రాఘవేంద్ర తదితరులు ఎమ్మెల్యేకు థాంక్స్ చెప్పారు. మున్సిపల్ చైర్మన్ గా బాధ్యతలు తొలిసారి చెవట్టిన బలరాం రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు కనీస అవసరాలు అయిన తాగునీరు, రహదారులు, డ్రైనేజీలు, పారిశుద్ధం మొదలగు వాటికి తాను అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి అధికారులం దరితో సమన్వయం చేసుకొని పని చేస్తామన్నారు. తాను ఎంతకాలం చైర్మన్ పదవిలో ఉన్నప్పటికీ ప్రజా శ్రేయస్సు లక్ష్యంగా పని చేస్తానని హామీ ఇచ్చారు. కాగా కౌన్సిల్ సమావేశంలో పట్టణంలో రోడ్లు డ్రైనేజీ ల కోసం రూ. 95 కోట్లు, మంచినీటి సరఫరా కోసం రూ. 120 కోట్లు, అండర్ డ్రైనేజీ నిర్మాణం కోసం రూ. 450 కోట్లు మొదలగు పనులకు ప్రతిపాదనలు కౌన్సిల్ ఎజెండాలో పొందుపరిచారు. కౌన్సిల్ ప్రారంభమైన 10 నిమిషాలకే ఎజెండా ఆమోదిస్తున్నామని చెబుతూ టిడిపి కౌన్సిలర్లు, వైసీపీలో నుంచి టీడీపీ లో చేరిన వారు బయటకు వెళ్ళిపోయారు. అనంతరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లతో మాత్రమే సమావేశం నిర్వహించడం జరిగింది. నూతన చైర్మన్ కు కౌన్సిలర్లు జయప్ప, నాగేంద్ర పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలిపారు. సమావేశంలో కమిషనర్ శ్రీనివాసులు, డిఇ బాలసుబ్రమణ్యం, వివిధ విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

పేదలకు కంటి వెలుగును ప్రసాదించడమే లయన్స్ క్లబ్ లక్ష్యం

ధర్మవరం రూరల్, నవంబర్ 30 ప్రభాతవార్త

మాట్లాడుతున్న లయన్స్ క్లబ్ నేతలు

పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో గల పేద ప్రజలకు కంటి వెలుగును ప్రసాదించడమే లయన్స్ క్లబ్ లక్ష్యము అని క్లబ్ అధ్యక్షులు వేణుగోపాలచార్యులు, కార్యదర్శి రమేష్‌బాబు, కోశాధికారి నాగేంద్ర తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. డిసెంబర్ 1వ తేది ఆదివారం ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో (వన్‌టౌన్‌పోలీస్‌స్టేషన్ ఎదురుగా) లయన్స్ ఉచిత కంటిచికిత్స శిభిరమును నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ శిభిరానికి క్యాంపు దాతగా కీర్తిశేషులు మెటికల చెన్నమ్మ, కీర్తిశేషులు మెటికల చెన్నప్ప, జ్ఞాపకార్థం కుమారుడు మెటికల కుళ్లాయప్ప వ్యవహరిస్తారని తెలిపారు. లయన్స్ క్లబ్‌క ఇమటీ వైద్య నిపుణులచే వైద్య పరీక్షలతోపాటు ఉచితంగా కంటి ఆపరేషన్లు కూడా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిభిరానికి ముఖ్య అతిథిగా డిఆర్‌డిఏ వెలుగు-అనంతపురం-పిడిఈశ్వరయ్య, ఫిజికల్ డైరెక్టర్-అనంతపురం సునీత పాల్గొంటారని తెలిపారు. సభ నిర్వహణను లయన్స్ కంటి ఆసుపత్రి వ్యవస్థాపకులు వెంకటస్వామి వ్యవహరిస్తారని తెలిపారు. కావున ఈ ఉచిత కంటి చికిత్స శిభిరమును పేద ప్రజలు సద్వినియోగం చేసుకుని తమ కంటికి మరింత ఆరోగ్యాన్ని ఇవ్వాలని తెలిపారు.

ప్రజాస్వామ్యమా.. నియంత పాలన.?

- అధికార పార్టీపై చైర్మన్ ఆగ్రహం
- వైయస్ జగన్ కు నేను వీరభక్తున్ని

హిందూపురం నవంబర్ 30 ప్రభాతవార్త

ఆగ్రహం వ్యక్తం చేస్తున్న చైర్మన్ బలరాం రెడ్డి

వైసిపి నా కన్నతల్లి లాంటిది అన్న చైర్మన్

మున్సిపల్ చైర్మన్ గా ఉన్న నాకు చైర్మన్ చాంబర్ ఇవ్వకుండా తాళం వేసి రాజ్యాంగ పదవిని అవమాని స్తారా ఇది ప్రజాస్వా మ్యమా లేక నియంత పాలన.. అంటూ పరోక్షంగా అధికార టిడిపిపై, మున్సిపల్ కమిషనర్ పై చైర్మన్ బలరాం రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. మూడు నెలల తర్వాత మున్సిపల్ కౌన్సిల్ సమావేశం శనివారం ఏర్పాటు చేశారు. నిర్ణీత సమయం 11 గంటలు దాటినా కమిషనర్ శ్రీనివాసులు ఛాంబర్ లో టిడిపి కౌన్సిలర్ల తో పాటు వైసీపీ నుంచి చేరిన కౌన్సిలర్లు మొత్తం 20 మంది వరకు మంతనాలు చేసుకుంటూ ఉండిపోయారు. అక్కడే కౌన్సిల్ కు హాజరు హాజరైనట్లు పట్టికలో సంతకాలు కూడా చేసేశారు. ఇది తెలుసుకుని తన కార్యాలయం నుంచి వెలుపలకు వచ్చి కమిషనర్ ఛాంబర్ ఎదుట చైర్మన్ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. కౌన్సిల్ హాలులో సమావేశం ఏర్పాటు చేయకుండా మీ ఇష్టం ఉన్నచోట మీటింగులు పెట్టుకొని వెళ్లిపోతారా అంటూ నిలదీశారు. మున్సిపల్ చైర్మన్ ఛాంబర్ కు కావాలని బొక్కలు పెట్టి తనకు ఇవ్వకుండా రిపేరీ ఉందని అబద్ధాలు చెబుతూ కించపరుస్తున్నారని విమర్శించారు. ఇంతలో కమిషనర్ అక్కడికి చేరుకుని మీకు అన్ని విషయాలు తెలుసు కదా అంటూ సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. మీకు ధర్మమేనా ఇది.. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కదా మేం పని చేసేది అని అధికారుల తీరును ఆక్షేపించారు. నేను జగన్ కు వీరభక్తున్ని పార్టీ అధినేత వైయస్ జగన్ కు తాను వీరభక్తుడ్ని అని, పార్టీ తనకు కన్నతల్లి లాంటిది అని మున్సిపల్ చైర్మన్ బలరాం రెడ్డి స్పష్టం చేశారు. కమిషనర్ చాంబర్ ఎదుట బలరాంరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేస్తున్న సమయంలో 30 వ వార్డు కౌన్సిలర్ ఆసిఫ్ వైసీపీ కండువాను భుజంపై వేయబోగా దానిని బలరాం రెడ్డి తీసివేయడంతో దానిపై వైసీపీలోని అయన ప్రత్యర్థి వర్గం సోషల్ మీడియాలో ఎటాక్ దిగింది. మున్సిపల్ కౌన్సిల్ సమావేశం జరిగేటప్పుడు చైర్మన్ గా అధ్యక్ష స్థానంలో ఉన్న తాను పార్టీ కండువా వేసుకోకూడదని అందర్నీ సమన్వయపరిచి సభను నడపాలన్న పద్ధతిని పాటిస్తూ, కొందరు తనకు కండువా వేసేందుకు వస్తే అప్పుడు వేసుకోలేదని క్లారిటీ ఇచ్చారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి అంటే తనకు తండ్రితో సమానం అన్నారు. తాను సమావేశాలకు వైయస్సార్ సిపి కండువాతోనే వెళ్తానని, ఇది అందరికీ తెలిసిందే అన్నారు. అయితే తమ పార్టీకి చెందిన కొందరు కౌన్సిలర్లు నాపై బురద చల్లేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. పార్టీ కోసం ఎవరు నిజంగా పనిచేస్తున్నారనేది ప్రజలకు తెలుసు అన్నారు.

చిన్మయ్ దాస్ అరెస్టుపై నిరసన

ర్యాలీ నిర్వహిస్తున్న హిందూ సంఘాలు

హిందూపురం టౌన్ నవంబర్ 30 ప్రభాతవార్త

బంగ్లాదేశ్లో ఇస్కాన్ గురువు చిన్మయిదాస్, ఇస్కాన్ భక్తుల అరెస్టులను, బంగ్లాదేశ్లో హిందువుల పై జరుగుతున్న దాడులను ఖండిస్తూ శనివారం హిందూపురం పట్టణంలో ఇస్కాన్ భక్త బృందం విహెచ్పి ఆధ్వర్యంలో శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించారు ఇస్కాన్, విహెచ్పి ప్రతినిధులు మాట్లాడుతూ ఇస్కాన్ గురువు చిన్మయిదాసును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు హిందువులపై తీవ్ర స్థాయిలో దాడులకు పాల్పడడం తగదని ఖండించారు ఈ కార్యక్రమంలో విహెచ్పి జిల్లా గౌరవాధ్యక్షుడు చారు కీర్తి, డి.ఈ రమేష్, సురు రామాంజనేయులు, జనార్ధన్, భక్త బృందం ప్రభువువులు హిందువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

వైభవంగా లక్ష దీపోత్సవం

హిందూపురం టౌన్ నవంబర్ 30 ప్రభాతవార్త

పట్టణంలోని టీచర్స్ కాలనీలో వెలసిన శ్రీ శనీశ్వర స్వామి ఆలయం, నానెప్ప నగర్ లోని బాలాజీ ఆలయంలో శ్రావణమాసం చివరి శనివారం సందర్భంగా లక్ష దీపోత్సవం కార్యక్రమం వైభవంగా జరిగింది ఆలయాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి దీపాలు వెలిగించారు అనంతరం ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

ఎమ్మార్పిఎస్ అనుబంధ సంస్థల ఆధ్వర్యంలో జరుగు ఎస్సీ వర్గీకరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

ధర్మవరం రూరల్, నవంబర్ 30 ప్రభాతవార్త

మాట్లాడుతున్న ఎమ్మార్పిఎస్ నాయకులు

మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎమ్మార్పిఎస్ అనుబంధనంగా ఆధ్వర్యంలో ఎమ్మార్పిఎస్ మాదిగ రాష్ట్ర అధికార ప్రతినిధి, రుద్ర పోగు సురేష్, దొడ్డు రామకృష్ణ ఆధ్వర్యంలో జరుగు ఎస్సీ వర్గీకరణ సమావేశానికి మాదిగలు పెద్దఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ధర్మవరం ఎమ్మార్పిఎస్ కమిటీ నాయకులు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.

నియోజకవర్గ కేంద్రంలో రోడ్డు కూడా వేయలేని చేతగాని నేత ప్రకాష్‌రెడ్డి

- త్వరలోనే కొత్త పింఛన్లు, రేషన్ కార్డులు మంజూరు చేస్తాం
- పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత



పింఛన్ల పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

రాప్తాడు నవంబర్30 ప్రభాతవార్త

నియోజకవర్గ కేంద్రంలో కనీసం రోడ్డు వేయించలేని చేతగాని వ్యక్తి మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విమర్శలు చేశారు. రాప్తాడు మండల కేంద్రంలో పండుగ వాతావరణంలో పింఛన్ల పంపిణీ జరిగింది. ఎమ్మెల్యే పరిటాల సునీత స్వయంగా ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. ముందుగా గ్రామస్తులు ఆమెకు స్వాగతం పలికారు. అనంతరం ఆమె పింఛన్లు పంపిణీ చేస్తూ... వారి స్పందనను తెలుసుకున్నారు. అలాగే రాప్తాడు మండల కేంద్రంలో ఇటీవల మంజూరు చేసిన గోకులం షెడ్ల నిర్మాణం పూర్తి కావడంతో వాటిని ఎమ్మెల్యే సునీత స్థానిక అధికారులు, నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ పింఛన్లు తీసుకుంటున్న ప్రతి ఒక్కరి కళ్లలో ఆనందం స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. పార్టీలకతీతంగా పింఛన్లు రేషన్ కార్డులు అందిస్తామన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత పాడి రైతుల కోసం గోకులం షెడ్లు మంజూరు చేశారని... వీటిని రాప్తాడు నియోజకవర్గంలో పెద్ద ఎత్తున నిర్మాణాలు చేపట్టినట్లు వివరించారు. జిల్లాలోని తొలి గోకులం షెడ్ పూర్తి చేసింది రాప్తాడు మండల కేంద్రంలోనేనని అన్నారు. వచ్చే నెలలో మొత్తం అన్ని పూర్తి చేసి.. రికార్డు స్థాయిలో గోకులం షెడ్లు ప్రారంభించే కార్యక్రమాన్ని చేపడతామన్నారు. గత ఐదేళ్లలో రాప్తాడు నియోజకవర్గంలో కనీసం ఒక రోడ్డు వేయకుండా, ఒక అభివృద్ధి పని చేయకుండా పాలన సాగించారని ఎమ్మెల్యే సునీత విమర్శలు చేశారు.

సంతోషంగా జీవించటం ముఖ్యం

- టిడిపి మైనార్టీ అధ్యక్షులు కొట్టం మాలిక్

మాల దారులకు అన్నదానం చేస్తున్న కొట్టం మాలిక్

పామిడి, నవంబర్ 30 ప్రభాతవార్త

మానవునిగా జీవించిన ప్రతి ఒక్కరూ విలువలతో జీవించటం చాలా అవసరమని, సంపాదన శాశ్వితం కాదని సంతోషంగా జీవించటమే ముఖ్యం అని టిడిపి మైనార్టీ అధ్యక్షులు కొట్టం మాలిక్ పేర్కొన్నారు. పట్టణంలోని అయ్యప్పస్వామి దేవాలయంలో 300 మంది అయ్యప్ప, ఆంజినే, శివుడి మాలదారులకు శనివారం టిడిపి మైనార్టీ అధ్యక్షులు కొట్టం మాలిక్ అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మనిషికి మనిషిగా గుర్తిస్తూ ఆపదలో ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జీవితంలో ఎంత సంపాదించాం అన్నది ముఖ్యం కాదని సంపాదించిన దానిలో కొత దేవుని సేవకు, నిరుపేదలను ఆదుకోవటానికి వినియోగిస్తే మానవ జన్మకు సార్థకం ఏర్పడుతుందని తెలిపారు. అయ్యప్ప, ఆంజినేయ, శివుడి మాలధారులకు అన్నదానం చేసి భారతీయులు అందరూ ఒక్కటే అని హిందూ-ముస్లిం భాయ్‌భాయ్ అన్న పదానికి నిదర్శనంగా నిలిచిన టిడిపి మైనార్టీ అధ్యక్షులు కొట్టం మాలిక్‌ను పలువురు అభినందిస్తుండటం గమనార్హం. ఈ కార్యక్రమంలో అయ్యప్ప, ఆంజినేయ, శివుడి మాలదారులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య పాఠశాలలో సోషల్ వీక్ డే సెలెబ్రేషన్స్

సోషల్ వీక్ డే సెలెబ్రేషన్స్ నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 30 ప్రభాతవార్త

కోర్టు రోడ్డులోని శ్రీ చైతన్య పాఠశాలలో సోషల్ వీక్‌డే సెలబ్రేషన్స్‌ను ఏజిఎం సుబ్బారెడ్డి ప్రారంభించారు. వారం రోజుల నుంచి రోజుకు ఒక ప్రత్యేక కార్యక్రమాలతో విద్యార్థుల సందడి చేశారు. న్యూస్ పేపర్ రీడింగ్ చిత్రలేఖనము క్విజ్ వ్యాసరచన వక్తృత్వ పోటీలు, వంటల పోటీలు ఇలా వారం రోజులపాటు కొనసాగాయి. ఈ కార్యక్రమాలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. చిన్న వయస్సులోనే ఇలాంటి వాటిలో కూడా విద్యార్థుల ప్రతిభ గుర్తించి వారిని ప్రశంసించారు. అనంతరం పాఠశాలలో పని చేసే ఆయాలను, వాచ్‌మెన్‌లను సెక్యురిటీ గార్డులను ఏజిఎం సుబ్బారెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తబస్సుం డీన్లు అప్పలనాయుడు, సిరాజుద్దీన్ అకాడమిక్ కోఆర్డినేటర్ ఇర్షాద్ ప్రైమరీ ఇన్‌చార్జ్ భారతి పాల్గొన్నారు.

దళిత ప్రాణాలు పోయినా పట్టించుకోరా

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 30 ప్రభాతవార్త

నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

దారుణంగా రోడ్డు ప్రమాదంలో దళితుల ప్రాణాలు కోల్పోయిన వారిని ఆదుకోవాలని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసి రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి పేర్కొన్నారు. శనివారం నగరంలోని బిఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఉద్యోగం, 20 లక్షలు ఆర్థిక సాయం ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరుతమంటే కలవ నీయక పోవడం సిగ్గు చేటని రోడ్డు మీద కూర్చొని కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాల్జ మానాడు, ఎ మ్మార్పి ఎస్, బిసి సంక్షేమ సంఘం సమత సైనిక్ దళ్, అంబేద్కర్ యువసేన నాయకులు సుగమంచి శ్రీనివాసులు, ఈశ్వరయ్య, ఆంజినేయులు, లక్ష్మినారాయణ, సంజీవప్ప, రామకృష్ణ, నరేంద్ర ఆది, భాధిత కుటుంబాలు పాల్గొన్నాయి.

జగ్గుల ప్రకాష్ మాదిగకు నివాళులు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 30 ప్రభాతవార్త

ఎమ్మార్పిఎస్ అనంతపురం జిల్లా మాజీ అధ్యక్షులు కీ.శే.జగ్గుల ప్రకాష్ మాదిగ 5వ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం ఎమ్మార్పిఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో అనంతపురంలోని ఉపాధ్యాయ భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. జగ్గుల ప్రకాష్ మాదిగ అనంతపురం జిల్లా అధ్యక్షులుగా ఎమ్మార్పిఎస్ ఉద్యమానికి చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ కొనియాడారు. ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షులు బండారు కదిరప్ప మాదిగ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముక్య అతిథిగా మాదిగ మహిళ సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు జగ్గుల స్వతంత్ర కుమారి మాదిగ, గౌరవ అతిథులుగా ఎమ్మార్పిఎస్ సీనియర్‌నేత కెబి.మధు మాదిగ, ఎంఇఎఫ్ జాతీయ అదనపు కార్యదర్శి బండారు శంకర్, ఎమ్మార్పిఎస్ జిల్లా వర్కింగ్‌ప్రెసిడెంట్ బండారు చంద్రశేఖర్ మాదిగ, ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు మన్నెపాకుల రమేష్, విహెచ్‌పిఎస్ నేతలు పెద్దన్న, జానకి రామయ్య, ఎంఎస్‌పి నేత నిషార్ అహ్మద్, మహిళా సమాఖ్య నేతలు పద్మావతి, నాగమ్మ, శాంతమ్మ, మహాలక్ష్మి, జయమ్మ,కార్యకర్తలు పాల్గొన్నారు.

రాయితీ షెడ్లు నిర్మాణానికి రైతుల ఆసక్తి

- ఇప్పటికే కొన్ని పూర్తి వేగంగా నిర్మాణాలు - కేటాయింపు కన్నా అధికంగా దరఖాస్తులు

పశువుల షెడ్డు నిర్మాణాన్ని పరిశీలిస్తున్న అధికారులు

శింగనమల, నవంబర్ 30 ప్రభాతవార్త

పశువలు, గొర్రెలు షెడ్లు నిర్మాణానికి ప్రభుత్వంరాయితీ ప్రకటించడంతో మండల వ్యాప్తంగా షెడ్ల నిర్మాణానికి రైతులు పెద్ద ఎత్తున ఆసక్తి కనబరుస్తున్నారు. ప్రభుత్వం కేటాయించిన దానికన్నా అధిక సంఖ్యలో దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఉపాధిహామీ పథకం కింద మొత్తం యూనిట్లలో 90శాతం రాయితీ 207000 రూపాయలు ప్రభుత్వం మంజూరు చేస్తుందని, రైతు తన వాటాగా 23వేలు చెల్లించాలన్నారు. మండల వ్యాప్తంగా అత్యధిక గ్రామల్లోఎనుముల పెంపకం, గొర్రెల పెంపకం చేసే మధ్య తరగతి ప్రజలు ఉండటం వల్ల పెద్ద ఎత్తున పశువుల షెడ్ల నిర్మాణానికి ఆసక్తి కనబరుస్తున్నారు. ఎంపిడిఓ నిర్మలాకుమారి మాట్లాడుతూ.. మొదటి విడతగా మండలానికి 66 పశువుల షెడ్లు మంజూరు అయ్యాయని, అన్ని నిర్మాణాలు ప్రారంభించినట్లు ఇప్పటికే 6 కంప్లీట్ అయ్యాయని, రూఫ్‌లెవెల్‌లో 10, పిల్లర్ల స్థాయిలో 50 ఉన్నట్లు, రైతులు రెండో విడతగా దరఖాస్తు ఇవ్వడంతో 79 పశువుల షెడ్ల మంజూరుకు పంపినట్లు త్వరలోనే అనుమతులు రాగానే రెండో విడతగా నిర్మాణానికి అనుమతులు ఇస్తామని ఆమె తెలిపారు. సంక్రాంతిలోపల ప్రారంభించేందుకు అధికారులు ప్రయత్నం చేస్తున్నారు.

టిసి వరుణ్‌ను కలిసిన జశ్వంత్ వ్యాస్

టిసి వరుణ్‌ను సన్మానిస్తున్న జశ్వంత్ వ్యాస్

అనంతపురం కల్చరల్, నవంబర్ 30 ప్రభాతవార్త

అనంతపురం, హిందూపురం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (అహుడ) చైర్మన్‌గా టిసి వరుణ్ ఇటీవల బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శనివారం తెలుగు యువత నాయకులు, బిసి సంక్షేమ సంఘం రాయలసీమ యువజన నాయకులు జశ్వంత్ వ్యాస్, అహుడా చైర్మన్ టిసి వరుణ్ వ్యక్తిగత కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా జశ్వంత్ వ్యాస్ మాట్లాడుతూ.. జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి ఉమ్మడి అనంతపురం జిల్లాలో పార్టీని ముందుండి ఏకతాటిపై నడిపించిన టిసి వరుణ్‌కు అహుడా చైర్మన్ పదవి రావడం శుభ పరిణామం అన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషించే అహుడా సంస్థ అభివృద్ధికి టిసి వరుణ్ చిత్తశుద్ధితో కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి కిరణ్‌కుమార్, తెలుగు యువత నాయకులు వాల్మీకి నరేష్, టిడిపి నాయకులు సుబ్బరాయుడు, నరేష్ యాదవ్, దుర్గ, బిసి నాయకులు పాల్గొన్నారు.

గుమ్మేపల్లిలో పింఛన్ల పంపిణీ

పింఛన్లు పంపిణీ చేస్తున్న గుమ్మేపల్లి సర్పంచు డేగల లలితమ్మ

శింగనమల, నవంబర్ 30 ప్రభాతవార్త

మండల పరిధిలోని గుమ్మేపల్లి గ్రామంలో శనివారం గ్రామ సర్పంచు డేగల లలితమ్మ, తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ సూచనల మేరకు ఉదయమే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ అధికారి నాగరాజు, నవీన్, డేగల శ్రీనివాసులు, మాజీ సర్పంచు నారాయణస్వామి, వడ్డేరామాంజినేయులు, డేగల లక్ష్మయ్య, బండి ఎరిస్వామి, డేగల ఓబులేసు, కమ్మర నారాయణస్వామి, కమ్మర శ్రీనివాసులు,రంగయ్య, మల్లికార్జున, ఓబుళపతి, డేగల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

అర్బన్ బ్యాంకులో ఆన్లైన్ సర్వీసెస్ ప్రారంభం

అనంతపురం ఓల్డ్ టౌన్ నవంబర్ 30 ప్రభాతవార్త

అనంతపురం అర్బన్ బ్యాంకులో ఆన్లైన్ సేవలను బ్యాంకు చైర్మన్ జె ఎల్ మురళీధర్ ప్రారంభించారు . శనివారం ఆన్లైన్ సేవలు ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూఅర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ ఖాతాదారులకు బ్యాంకింగ్ ఆన్లైన్ సేవలను వేగవంతంగా అందిస్తున్నామని అందులో భాగంగా ఈరోజు నుండి ఆర్ టి జి ఎస్ , నెఫ్ట్ సౌకర్యాలని ఖాతాదారులు వినియోగించుకోవాలని అతి త్వరలోనే సి టి సి చెక్ బుక్ సౌకర్యం ఏటీఎం సేవలు కూడా త్వరలోనే అందిస్తామని ఆయన తెలిపారు. జిల్లాలో జాతీయ బ్యాంకులు అందించే డిజిటల్ సేవలలో అర్బన్ బ్యాంక్ ఏమాత్రం తీసిపోదని ఖాతాదారుల వేగవంత సేవల కోసం బ్యాంక్ పాలకవర్గం సిబ్బంది ఉద్యోగస్తులు కృషి చేస్తున్నామని ,ఈ డిజిటల్ పోటీ ప్రపంచంలో అర్బన్ బ్యాంక్ తనదైన శైలిలో ఖాతాదారులకు డిపాజిట్ దారులకు మెరుగైన వివిధ రకాల బ్యాంకింగ్ సేవలు అందించగలుగుతామని ఈ ఆన్లైన్ సేవలు అనంత ప్రజలను వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యాక్సిస్ బ్యాంక్ ఏపీ సర్కిల్ హెడ్ జే రవీంద్రనాథ్ , బ్యాంక్ సీఈవో ఎం.విజయభాస్కర్, బ్యాంకు డైరెక్టర్లు సుంకర రమేష్ రొల్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఎరువులు మందులు దుకాణాలపై విజిలెన్స్ తనిఖీలు

అనంతపురం ఓల్డ్ టౌన్ నవంబర్ 30 ప్రభాతవార్త

ఎరువులు, క్రిమిసంహారక మందుల దుకాణాలపై విజిలెన్స్ అండ్ ఎంఫోర్సుమెంట్ అధికారుల ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అనంతపురము విజిలెన్స్ అండ్ ఎంఫోర్సుమెంట్ అధికారి . ప్రసాద్ ఆదేశాల తో కళ్యాణదుర్గం పట్టణంలో ని మన గ్రోమోర్ ఫెర్టిలైజర్ షాప్ ఓం సాయి ట్రేడర్స్ పెస్టిసైడ్ దుకాణాలు పై విజిలెన్స్ సిఐ కె. శ్రీనివాసులు, వ్యవసాయాధికారి జే. వాసు ప్రకాష్,డిసిటిఓ. బి. సురేష్ కుమార్, స్థానిక వ్యవసాయ శాఖసహాయ సంచాలకులు యన్. పి. యల్లప్ప లు సంయుక్తముగా తనిఖీలు చేపట్టగా ఈ తనిఖీలలో కాలం చెల్లిన 5 రకాల పురుగుల మందులను గుర్తించారు. నిబంధనలకు విరుద్ధముగా షాపు లో విక్రయాలు జరపడం పురుగు మందుల చట్ట ప్రకారం నేరము. అందులకు గాను 27.50 లీ (రూ.53,679/ విలువ గల) పురుగు మందులను ఆంధ్రప్రదేశ్ పురగుల మందు చట్టం ప్రకారం సదరు పురుగు మందులను జప్తు చేసి తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తము సహాయ సంచాలకులు అప్పగించారు. నిషేధిత , కాలం చెల్లిన పురుగు మందు విక్రయాలు జరపరాదని ఈ సందర్భంగా షాపు యజమానులను హెచ్చరించారు.

డిసెంబర్ 3న విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 30 ప్రభాతవార్త

అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవంను డిసెంబర్ 3న ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాల, రూస ఆడిటోరియం హాల్‌లో నిర్వహించనున్నట్లు విభిన్న ప్రతిభావంతుల, హిజ్రా, సంక్షేమశాఖ సహాయ సంచాలకులు ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాలోని దివ్యాంగులు, స్వచ్ఛంద సేవా సంస్థలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

అర్బన్ నియోజకవర్గ సమస్యలు.. ముఖ్యమంత్రి దృష్టికి

- అభివృద్ధి పనులు, సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే దగ్గుపాటి వినతి
- నేమకల్లులో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే దగ్గుపాటి

ముఖ్యమంత్రికి పుష్పగుచ్చాలు అందజేస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం అర్బన్, నవంబర్ 30 ప్రభాతవార్త

అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, సమస్యల్ని ఎమ్మెల్యే దుగ్గుపాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లారు. రాయదుర్గం నియోజకవర్గ కేంద్రంలో పింఛన్ల పంపిణీ కోసం వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబును అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి కలిశారు. నేమకల్లులో సీఎంకు పుష్పగుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి పాల్గొన్న పలు కార్యక్రమాల్లో జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపి, ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి పాల్గొన్నారు. చంద్రబాబు జిల్లా ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులతో నిర్వహించిన అంతర్గత సమావేశంలో కూడా దగ్గుపాటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి పలు అంశాలు తీసుకెళ్లారు. నగరంలో డ్రైనేజీ సమస్య తీవ్రంగాఉన్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించాలన్నారు. అలాగే డంపింగ్‌యార్డు తరలింపుకు స్థలం కేటాయింపుపై కూడా విజ్ఞప్తి చేశారు. మరువ వంక, నడిమి వంకలకు ప్రొటెక్షన్ వాల్స్ నిర్మాణం గురించి కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అర్బన్ నియోజకవర్గంలోని నాలుగు పంచాయితీలకు అదనంగా నిదులు కేటాయించాలని కూడా ఎమ్మెల్యే దగ్గుపాటి విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్ కార్యకర్తల ర్యాలీ

ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు

అనంతపురం, నవంబర్ 30 ప్రభాతవార్త బ్యూరో

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, సిడబ్ల్యూసి సభ్యులు డాక్టర్ రఘువీరారెడ్డి, భగీరథ విజయ యాత్రతో శ్రీశైలం రిజర్వాయర్ నుంచి కృష్ణా జలాలను జీడిపల్లి రిజర్వాయర్‌కు తీసుకొచ్చి 12 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా కళ్యాణదుర్గంలో శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రాయలీ నిర్వహించారు. కాంగ్రెస్ అనంతపురం జిల్లా ఇన్‌చార్జ్ కమతం నరసింహులు, ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి అధికారులకు వివిధ సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రెటరీ ప్రతాప్‌రెడ్డి, స్టేట్ మైనార్టీ సెల్ అధ్యక్షులు దాదా గాంధీ, ఏఐసిసి ఎస్సీ సెల్ మెంబర్ శంకర్, కాంగ్రెస్ గుంతకల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కె.ప్రభాకర్, రాయదుర్గం ఇన్‌చార్జ్ చిన్నయప్ప, కళ్యాణదుర్గం ఇన్‌చార్జ్ రాంభూపాల్‌రెడ్డి, గుంతకల్ పట్టణ అధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా, నియోజకవర్గ అధికార ప్రతినిధి రామాంజినేయులు, పిసిసి మెంబర్ లక్ష్మినారాయణ యాదవ్, స్టేట్ మైనార్టీ సెల్ జనరల్ సెక్రెటరీ యూసుఫ్, జిల్లా జనరల్ సెక్రెటరీ రామచంద్ర, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు రవికుమార్, మండల రైతు సంఘం నాయకులు కమాన్ తిమ్మరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప నామస్మరణతో మారుమోగిన పురవీధులు

అంగరంగ వైభవంగా అయ్యప్ప గ్రామోత్సవం!

రాప్తాడు నవంబర్30 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శనివారం శ్రీ అయ్యప్ప స్వామి గ్రామోత్సవం ఆలయ నిర్వాహకులు అంగరంగ వైభవంగా నిర్వహించారు, శనివారం ఉదయం నుండి స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలతో పాటు సాయంత్రం ఐదు గంటలకు గ్రామోత్సవం నిర్వహించారు, గ్రామోత్సవంలో మహిళలు సాంప్రదాయ దుస్తులలో దీపాలు వెలిగించి ద్వీప కాంతులతో ప్రత్యేక ఆకర్షణగా నిలవడం జరిగింది, అలాగే కన్నె స్వాములు కలశంతో పురవీధుల గుండా స్వామివారి గీతాలతో ఆకట్టుకోవడం జరిగింది, రాత్రి అయ్యప్ప స్వామి భక్తులు, గ్రామస్తులు, అయ్యప్ప స్వామి కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు. అయ్యప్ప స్వాములకు గ్రామస్తులకు (బిక్ష) అన్నప్రసాదము ఏర్పాటు చేశారు.

అనంత వెంకటరామిరెడ్డిపై వ్యక్తిగత దాడి అప్రజాస్వామికం

- అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కె.వి.రమణ

అనంతపురం, నవంబర్ 30 ప్రభాతవార్త బ్యూరో

కె.వి.రమణ

వైఎస్ఆర్‌సిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డిపై తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి వ్యక్తిగత దాడికి దిగడం అప్రజాస్వామ్యమని, ఆయన తరచూ పోస్టులు పెడుతున్నా కూటమి ప్రభుత్వం కళ్లున్న కబోదిలా చూస్తూ ఊరుకుంటోందని అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కె.వి.రమణ ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు. జెసి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడే భాష పశుభాష అని ఆయన పేర్కొన్నారు. నిన్నటి దినం వైఎస్ఆర్‌సిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పత్రికా విలేకరుల సమావేశంలో ఆర్‌టిపిపి నుంచి ప్లె యాష్‌కు సంబంధించి అటు బిజెపి ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి ఇటు జెసి ప్రభాకర్‌రెడ్డిలు పోటీలు పడి తరలించుకుపోవడం సరైందికాదని విమర్శించారు. దానికి తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి సరైన సమాధానం చెప్పలేక వ్యక్తిగత దాడికి దిగారన్నారు. చదువుకుంటే విజ్ఞానం వస్తుందని, విజ్ఞానం వస్తే విలువలు పాటిస్తారనేది మనం నేర్చుకున్న చదువు, అయితే వీరు మాట్లాడుతున్న భాష ఏ రకానికి చెందిన చదువో వారే చెప్పాలని ఆయన ప్రశ్నించారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తల్లిని సైతం ఇదే తరహాలో తిట్టడం, ఆ తరువాత ఆ దృశ్యాలను చూసిన ప్రజలు ఇతనిపై సామాజిక మాధ్యమాలలో పెట్టిన పోస్టులు అతి జుగుప్సాకరం. దీనిని బట్టి ఇతను ఎంతకైనా దిగజార గలడని అర్థం అవుతుంది అన్నారు. ఇక దీనికి విరుగుడు ప్రజాతంత్ర పోరాటమే. ప్రజాస్వామ్యానికి ప్రమాదం ఏర్పడినప్పుడు ప్రజలే నిలబడి పోరాడాలి. దానికి నాయతకవ ం వైఎస్ఆర్‌సిపి వహించాలి అని కెవి.రమణ అభిప్రాయ పడ్డారు.

మౌళిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని

- అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ

వికలాంగులకు పింఛన్లను పంపిణీచేస్తున్న ఎమ్మెలే బండారు శ్రావణీశ్రీ

బుక్కరాయసముద్రం నవంబర్ 30 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం పంచాయితీ పరిదిలోని గౌరయ్య కొట్టాల్లో మౌళికవతులు తాగునీరు,విద్యుత్,డ్రైనేజుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని శింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ అన్నారు. శనివారం బుక్కరాయసముద్రం పంచాయితీ పరిదిలోని గౌరయ్య కొట్టాల్లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కార్యక్రమంలో వారు పాల్గొన్నారు.ఈ సందర్భంగ కాలనివాసులు ఎమ్మెల్యేతో మాట్లడుతూ మౌళిక సమస్యల పై ప్రజాప్రతినిదులకు అదికారులను తెలియజేసినా పట్టించుకోవడంలేదని వారి ముందర వాపోయారు.సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అదికారులను ఆదేశించారు. కాలనికి చెందిన టిడిపి కార్యకర్త మల్లేష్ అనారోగ్యకారణాలతో ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని వైద్యం ఖన్చులకోసం 10వేలు ఆర్థిక సహాయచేశారు.ఈ కార్యక్రమంలో వారి వెంట టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి రామలింగారెడ్డి,మండల టిడిపి కన్వీనర్ అశోక్,పసుపుల నారాయణరెడ్డి,ఓబులపతి,లక్ష్మినారాయణ, కేశన్న,గొట్లూరు నరేష్,ముని,ఎర్రిస్వామి, అశోక్,వడ్డెరామాంజి పాల్గొన్నారు.

సకాలంలో ఫించన్ పంపిణీ చేశాం

- పంచాయితీ కార్యదర్శి యు.హిదయతుల్లా

ఫించన్‌దారులకు పెన్షన్ అందజేస్తున్న కార్యదర్శి హిదయతుల్లా

అనంతపురం రూరల్,నవంబర్30ప్రభాతవార్త

అనంతపురం రూరల్ మండలం కక్కలపల్లి క్లాస్టర్ ,కక్కలపల్లి కాలనీ,రుద్రంపేట,కురుకుంట పంచాయితీలోని ఫించన్‌దారులందరికి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత,ఆదే విధంగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటీ ప్రసాద్ ఆదేశాల మేరకు సచివాలయ సిబ్బందితోను,స్థానిక నాయకులతో కలసి ఇంటీంటికి వెళ్లి ఫించన్‌ను పంపిణీ చేయడం జరిగిందని పంచాయితీ కార్యదర్శి హిదయతుల్లా తెలిపారు.అన్ని పంచాయితీలో అనేక మందికి వివిధ కారణలతో మంచనానికి పరిమితమైన ఫించన్ దారులకు ఒక్కోరికి రూ.15వేలు మంజూరు కావడంతో మంజూరైన అమౌంట్‌ను ఫించన్‌దారులందరికి సకాలంలో పంపిణీ చేయడం జరిగిందని ఆ గ్రామాల పంచాయితీ కార్యదర్శి హిదయతుల్లా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

దేవుని మాన్య భూమి ఆక్రమణ గ్రామస్తుల ఆందోళన

04ATP13_04ATP13.qxd 30-11-2024 PM 11:06 Page 1

ముఖ్యమంత్రి చంద్రబాబుకు స్వాగతం పలికిన మంత్రులు, ఎమ్మెల్యేలు

ముఖ్యమంత్రి చంద్రబాబుకు స్వాగతం పలుకుతున్న ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు.

రాయదుర్గం, నవంబర్ 30 ప్రభాతవార్త:

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాయదుర్గం నియోజకవర్గంలోని బొమ్మనహాళ్ మండలంలోని నేమకల్లు గ్రామంలో హెలీప్యాడ్‌కు చేరుకున్న సందర్భంగా మంత్రులు, ఎమ్మెల్యేలు పుష్పగుచ్చాలు అందించి ఘన స్వాగతం పలికారు. బొమ్మనహాళ్ మండలంలోని నేమకల్లు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనేందుకు నేమకల్లు హెల్యీప్యాడ్‌కు చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శనివారం మధ్యాహ్నం 1.30గంటలకు నేమకల్లు హెలీప్యాడ్‌కు చేరుకున్నారు. రాష్ట్రముఖ్యమంత్రికి రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖమంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్రవెనుకబడిన తరగతుల సంక్షేమం, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత, ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, అనంతపురం ఎంపి అంబికా లక్ష్మీనారాయణ, హిందూపురం ఎంపి బికే.పార్థసారథి, సెర్స్ సీఈఓ వీర పాండ్యన్ ఐఏఎస్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ వి ఐఏఎస్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ విన్నూతన్న, అనంతపురం ఎమ్మెల్యే దుగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాలసునీతమ్మ, గుంతకల్లుఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, మడకశిర ఎమ్మెల్యే యంయస్ రాజు, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, పుట్టపర్తి శాసన సభ్యులు సింధూరెడ్డి, పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే పల్లె రఘునాథ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామి, అనంతపురం మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి, మాజీ జెడ్పీ ఛైర్మెన్, కడప ఆర్టీసి రీజనల్ ఛైర్మెన్ పూలనాగరాజు, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

ఫింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 30 ప్రభాతవార్త:

మున్సిపాలిటి పరిధిలోని కోట వీధిలో సామా.ఇక భద్రత ఎన్టీఆర్ భరోసా ఫింఛన్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, ఫింఛన్లు పంపీణీ చేసిన ఎమ్మెల్యే అమిలినేని కు ఆంజనేయ స్వామి ఆలయం వద్ద పూర్ణకుంబంతో స్వాగతం పలికిన ఆలయ అర్చకులు. టీడీపీ నాయకులు అనంతరం ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు. కాలనీలో పలు ఇళ్ళకు వెళ్ళి స్వయంగా ఫింఛన్లు అందజేశారు. రేపు ఒకటో తారీకు ఆదివారం కావడంతో 30వ తారీకునే ఫింఛన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ గత ప్రభుత్వంలో 3000 రూపాయలు ఫింఛన్ అందించడానికి ప్రతి ఏడాదీ 250 రూపాయలు పెంచేతూ ఐదేళ్ళకు ఇచ్చారు. కానీ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 4000 అందించారని ఒకటో తారీకు ఆదివారం అయితే ముందు రోజే ఫింఛన్లు పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయం

ఫింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అమిలినేని.

తీసుకొని అందుకు తమను కూడా భాగస్వాములను చేసి ఫింఛన్ల పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందిస్తుండటం చాలా సంతోషం. గతంలో ఫింఛన్లు పంపిణీ చేసే వాలంటీర్లకు అందులో 50 వసూలు చేసేవారని ఫింఛన్లు తీసుకునేవారు చెబుతన్నారు. ఇప్పుడు అలాంటి పరిస్థితి లేకుండా, వాలంటీర్లు తేకుండానే పూర్తి స్థాయిలో ఫింఛన్లు అందిస్తున్నాం.

నియోజకవర్గ కేంద్రంలో రోడ్డు కూడా వేయలేని చేతగాని నేత ప్రకాష్‌రెడ్డి

- పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత

పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

రాప్తాడు, నవంబర్ 30 ప్రభాతవార్త

నియోజకవర్గ కేంద్రంలో కనీసం రోడ్డు వేయించలేని చేతగాని వ్యక్తి మాజీ ఎమ్మెల్యే ప్రకాస్‌రెడ్డి అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విమర్శలు చేశారు. రాప్తాడు మండల కేంద్రంలో పండుగ వాతావరణంలో పింఛన్ల పంపిణీ జరిగింది. ఎమ్మెల్యే పరిటాల సునీత స్వయంగా ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. ముందుగా గ్రామస్తులు ఆమెకు ఘనస్వాతం పలికారు. అనంతరం ఆమె ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేస్తూ.. వారి స్పందనను తెలుసుకున్నారు. అలాగే రాప్తాడు మండల కేంద్రంలో ఇటీవల మంజూరు చేసిన గోకులం షెడ్ల నిర్మాణం పూర్తి కావడంతో వాటిని ఎమ్మెల్యే సునీత స్థానిక అధికారులు, నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ.. పింఛన్లు తీసుకుంటున్న ప్రతి ఒక్కరి కళ్లల్లో ఆనందం స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. గతంలో 500 రూపాయలు ఉన్న పింఛన్‌ను వేగంగా 4వేలు తీసుకెళ్లిన ఘనత ముఖ్యమంత్రి చంద్రాబునాయుడుకి దక్కిందన్నారు. వచ్చే నెలలో తొలి గోకులం షెడ్ పూర్తి చ ఏసింది రాప్తాడు మండల కేంద్రంలోనేనని అన్నారు. వచ్చే నెలలో మొత్తం అన్ని పూర్తి చేసి రికార్డు స్థాయిలో గోకుళం షెడ్లు ప్రారంభించే కార్యక్రమాన్ని చేపడుతామన్నారు. గత ఐదేళ్లలో రాప్తాడు నియోజకవర్గంలో కనీసం ఒక రోడ్డు వేయకుండా, ఒక అభివృద్ధి పని చేయకుండా పాలన సాగించారని ఎమ్మెల్యే సునీత విమర్శలు చేశారు.

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి స్వాగతం పలికిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

సీఎం చంద్రబాబుకు పూల బొకేను అందిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, నవంబర్ 30 ప్రభాతవార్త

జిల్లా పర్యట నకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయు డుని శనివారం రాయదుర్గం నియోకజవర్గం లోని బొమ్మన హాళ్ మండలం నేమకల్లు గ్రామం లో ఎన్టీఆర్‌పింఛన్లపంపిణీ కార్యక్రమంలో పాల్గొనేందుకు నేమకల్లుహెలీప్యాడ్‌కు చేరుకున్న ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుకి శింగనమలఎమ్మెల్యే బండారుశ్రావణి పుష్పగుచ్చంఅందజేసి స్వాగతం పలికారు.

ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే కందికుంట

ముఖ్యమంత్రికి పుష్పగుచ్చం అందజేస్తున్న ఎమ్మెల్యే కందికుంట

కదిరి, నవంబర్ 30 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉమ్మడి అనంతపురంజిల్లా పర్యటనకువచ్చిన సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పుష్పగుచ్చం అందజేసి ఘన స్వాగతం పలికారు. శనివారం ఎన్టీఆర్ పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి రాయదుర్గం నియోకవర్గం న్యామకల్లు గ్రామానికి విచ్చేసిన ముఖ్యమంత్రికి హెలీప్యాడ్ వద్ద ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ స్వాగతం పలికారు.

రాప్తాడు నియోజకవర్గంలో సమస్యలు పరిష్కరించండి

- ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కోరిన ఎమ్మెల్యే పరిటాల సునీత

ముఖ్యమంత్రికి పుష్పగుచ్చం ఇస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

అనంతపురం, నవంబర్ 30 ప్రభాతవార్త బ్యూరో

రాప్తాడు నియోజకవర్గంలో సమస్యల్ని, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టు పనులు కొనసాగించాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎ మ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు రాయదుర్గం నియోజకవర్గం నేమకల్లుకు వచ్చిన సందర్భంగా ఆమె కలిశారు. ముందుగా ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. అనంతరం జిల్లాకలెక్టర్ ద్వారా నియోజకవర్గంలో ఉన్న సమస్యల్ని చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. పేరూరు, అప్పర్ పెన్నార్ ప్రాజెక్టు పనులు కొనసాగించడంతోపాటు భూములు ఇచ్చిన రైతులకు ప్రస్తుతం మార్కెట్ ధర ప్రకారం పరిహారం ఇవ్వాలని కోరారు. గత అసెంబ్లీ సమావేశాల సమయంలోనే ముఖ్యమంత్రితోపాటు వివిధ శాఖల మంత్రల దృష్టికి ఈ సమస్యలన్ని తీసుకెళ్లారు. తాజాగా చంద్రబాబుకు జిల్లాకు వచ్చిన నేపథ్యంలో మరోసారి ఆయనకు నియోజకవర్గంలో చేపట్టాల్సిన వాటిని ఎమ్మెల్యే సునీత వివరించారు.

గర్భస్తు పిండ లింగ నిర్ధారణ నియంత్రణ చట్టం పై జిల్లా స్థాయి సమీక్ష

మల్టీ మెంబర్ ఆధారిత కమిటీ సమావేశం నిర్వహిస్తున్న కలెక్టర్

సత్య సాయి జిల్లా వైద్యము నవంబర్ 30 ప్రభాతవార్త:

పూర్వ గర్భస్థ, గర్భస్థ పిండలింగ నిర్ధారణ నియంత్రణ చట్టం పై మల్టీ మెంబర్ ఆధారిత కమిట సమావేశము జిల్లా కలెక్టర్ కార్యాల యములో శనివారం నిర్వహించారు.జిల్లా కెలెక్టర్ చేతన్ అద్యక్షతన జరిగిన ఈ సమావేశములో జిల్లాలో పి సి పి ఎన్ డి టి చట్టం అమలుపై జిల్లా అదనపు జడ్జి శైలజ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని మంజువాణి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి నాగేంద్ర నాయక్ , ఆర్డిటి హాస్పిటల్ డైరెక్టర్ ప్రవీణ్, డెమో బాబాపుకర్రన్ తో చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లింగ నిర్ధారణ నియంత్రణ చట్టంపై ప్రజెల్లో ముఖ్యంగా వైద్య ఆరోగ్య సిబ్బంది, అంగన్ వాడిలలో, విద్యార్థులు, స్వచ్ఛంద సేవా సంస్థల్లో అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో దరఖాస్తు చేసుకున్న ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులలో స్కానింగ్ సెంటర్ల నిర్వహణకు అనుమతులు ఇచ్చారు. ఇప్పటికే రిజిస్టర్ అయిన స్కోనింగ్ సెంటర్లలో మార్పులు, రీనువల్ కు అనుతుతులు ఇచ్చారు. వైద్య ఆరోగ్య మరిము అంగన్ వాడి సిబ్బంది కమిటీలుగా ఏర్పడి అనాథలుగా వదిలి వేయబడి నా పసిపిల్లల వివరాలు సేకరించాలన్నారు. జిల్లాలోని అల్ట్రా స్కానింగ్ సెంటర్లో అకస్మిక తనిఖీలు నిర్వహించి లింగనిర్ధారణ పరిక్షలు జరగ కుండా చూడాలన్నారు.రిజిష్టర్ కాని స్కానింగ్ సెంటర్ల్, యజమానులపై, లింగ్ నిర్ధారం పరిక్షలు జరిపే స్కోనిర్ సెంటర్ల యాజమానుల, డాక్టర్ల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.జిల్లాలోని అన్ని స్కానింగ్ సెంటర్లలో అకస్మిక తనిఖీలు నిర్వహిచి ఎక్కడ లింగ నిర్ధారన పరీక్షలు జరగా కుండా చూడాలని ఆదేశించారు. లింగ నిర్ధారం పరిక్షలు జరిగినట్లు నిర్ధారణ అయితే కఠిన చర్యలు తీసు కొంటమని హెచ్చరించారు.

ఒకరోజు ముందుగా పెన్షన్ లను పంపిణీలో అవ్వా తాతల ఆనందం..!

లబ్ధిదారులకు పెన్షన్లను అందజేస్తున్న దృశ్యం

మడకశిర టౌన్ నవంబర్ 30 ప్రభాతవార్త ,

పేద వర్గాలకు కూటమి ప్రభుత్వం అందించే సామాజిక పింఛన్ మొత్తం రూ.మూడు వేల నుంచి రూ.నాలుగు వేలకు పెంచిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దక్కిందని ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పేర్కొన్నారు.శనివారం మండల పరిధిలోని ఆర్ అనంతపురం, ఆమిదాల గొంది గ్రామాలలో వృద్ధులకు,వితంతువులకు ,వికలాంగులకు పెన్షన్లను ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు మాట్లాడుతూ: గత వైసిపి ప్రభుత్వంలో మూడు వేల రూపాయలు పెన్షన్ ఇవ్వడానికి 5 ఏళ్లు పట్టిందని చంద్రబాబు నాయుడు సీఎం కాగానే నాలుగు వేల రూపాయలు పెన్షలను లబ్ధిదారులకు పంపిణీ చేసిన ఘనత సిఎం చంద్రబాబుకే తగ్గుతుందన్నారు. 2014 వరకు కేవలం రూ.200 ఉన్న పెన్షన్‌ను అప్పటి టీడీపీ ప్రభుత్వం తొలుత రూ.వెయ్యి, ఆ తర్వాత రూ.2000 చేసింది. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం రూ. 3వేలు చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఏడాదికి రూ.250 చొప్పున ఐదేళ్లలో రూ.1,000 పెంచడంపై లబ్ధిదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి కౌన్సిలర్లు ఉమాశంకర్ శ్రీనివాసులు . హనుమంతు తెలుగుయువత నాయకుడు తిమ్మరాజు సీనియర్ నాయకులు ఓబులేసు మాధవరాజు, రంగే గౌడ్,మంజునాథ్,నాగభూషన్‌రెడ్డి భాస్కర్‌రెడ్డి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను చంద్రబాబు అమలు

ఒక రోజు ముందుగానే పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

బుక్కపట్నం నవంబర్ 30ప్రభాతవార్త

ఇది ప్రజల సంక్షేమ ప్రభుత్వమని రాష్ట్ర అభివృద్ధితో పాటు సంక్షేమ కార్యక్రమాలను నగర్వంగా నిర్వహిస్తోందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తొలి మాసం నుంచే ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లను పెంచి ప్రతినెలా ఒకటో తేదీన పంపిణీ చేస్తున్నామని అన్నారు. డిసెంబర్ 1 ఆదివారం కావడంతో ఒక రోజు ముందుగానే ప్రభుత్వం నవంబర్ 30 నే పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది. అందులో భాగంగా శనివారం పుట్టపర్తి నియోజకవర్గంలోని కొత్తచెరువు మండలం కేశాపురం ,మైలసముద్రం ,నారేపల్లి పంచాయతీల్లో , బుక్కపట్నం ఎస్సీ కాలనీలో కొత్తచెరువు లో ఎమ్మెల్యే చేతుల మీదుగా లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ప్రజల తరపున ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పింఛన్ల పెంపు తో పాటు మహిళలకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందించే కార్యక్రమాన్ని కూడా చేపట్టామని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో తీవ్ర అధ్వానంగా రోడ్లను కూటమి ప్రభుత్వం బాగు చేయించే కార్యక్రమాన్ని కూడా చేపట్టిందని గుర్తు చేశారు. గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టి పంచాయతీల అభివృద్ధికి ఈ ప్రభుత్వం శ్రీకారం చూస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. టీడిపి ఎన్నికల మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాలను దశల వారీగా ఈ ప్రభుత్వం అమలు చేస్తుందని పేర్కొన్నారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, గత ఐదేళ్ల జగన్ మోహన్ రెడ్డి పాలన మొత్తం అవినీతి మయం అన్నారు. రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు, రంగాలను వైసిపి ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 5 మాసాల్లోనే రాష్ట్రంలో అభివృద్ధి ,సంక్షేమం రెండు కళ్లలా అమలు చేస్తోందని పేర్కొన్నారు. కొత్త చెరువు, బుక్కపట్నంలో అనారోగ్యంతో బాధపడుతున్న పలువురిని మాజీమంత్రి డాక్టర్ పల్లెరఘునాథ్ రెడ్డి పరామర్శించి ధైర్యం చెప్పి ఓదార్చారు.వారికీ కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తచెరువు ,బుక్కపట్నం మండలాల ప్రభుత్వ అధికారులు,మండల కన్వీనర్లు రామకృష్ణ ,శ్రీనివాసులు , మల్లి రెడ్డి ,సాలెక్కగారి శ్రీనివాసులు , ఎస్సీ కార్పొరేషన్ యశోదమ్మ, మాజీ ఎంపీపీ బాలు,కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఫించన్ పంపిణీ చేస్తున్న దృశ్యం

పల్లె మొహం చూడని వ్యవసాయ అధికారి

- పని వేళల్లో కార్యాలయానికి తాళం - ఇబ్బందులు పడుతున్నరైతులు

పని వేళల్లో వ్యవసాయ కార్యాలయానికి తాళాలు వేసిన దృశ్యం

హిందూపురం టౌన్ నవంబర్ 30 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం పాటుపడుతుంటే ప్రభుత్వ లక్ష్యాలను నీరుగార్చే విధంగా హిందూపురం మండల వ్యవసాయ అధికారి వ్యవహరిస్తున్నారు. రైతులకు నిత్యం అందుబాటులో ఉండాల్సిన మండల వ్యవసాయ అధికారి కార్యాలయానికి చుట్టముచూపుగా వచ్చి వెళుతున్నారు మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో అందుబాటులో ఉండరు పల్లెల మొహం కూడా చూడడం లేదు అన్న విమర్శలు జోరుగా ఉన్నాయి వ్యవసాయ అధికారి కార్యాలయానికి రారు పల్లెలకు వెళ్లరు ఎప్పుడో ఒకసారి తూతూ మంత్రంగా పల్లెలకు వెళ్లి ఫోటోలు తీసుకుని ప్రెస్ నోట్ లు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారే తప్ప క్షేత్రస్థాయిలో రైతులకు అనుసంధానంగా ఉండి చీడపురుగుల నివారణకు పంటల మెరుగుదలకు క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పిస్తూ పర్యటించాల్సిన అవసరం ఉంటుంది ప్రస్తుతం రబి సీజన్ లో మొక్కజొన్న, వరి పంటల సాగు జరుగుతుంది అయితే ఇలాంటి సమయంలో రైతులు ఎలాంటి విత్తనాలు వాడాలి ఎరువులు ఏవి వాడాలి పంటలపై వివిధ సందేహాల నివృత్తి కోసం నిత్యం కార్యాలయానికి వస్తుంటారు వ్యవసాయ అధికారి కూడా పల్లెల బాట పట్టి రైతులకు అవగాహన కల్పిస్తూ సందేహాలు తీర్చాల్సిన అవసరం ఉంటుంది అదేవిధంగా తుఫాను కారణంగా పంటలపై రైతుల సమస్యలను వ్యవసాయ అధికారి క్షేత్రస్థాయిలో రైతులకు సమాచారాన్ని అందవేయాల్సిన అవసరం ఉంటుంది కానీ ప్రస్తుత మండల వ్యవసాయ అధికారి పని వేలల్లో కూడా కార్యాలయంలో అందుబాటులో ఉండడం లేదు మండల వ్యవసాయ అధికారి కార్యాలయం ప్రతిరోజు తాళాలు వేసే ఉంటాది కార్యాలయానికి ఎప్పుడు వస్తారు ఎప్పుడు వెళతారో ఎవరికీ తెలియదు రైతులు కార్యాలయానికి తాళాలు వేశారు అంటూ అడిగితే భోజన విరామం, తదితర సాకులు చెబుతున్నారూ. కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారి సహా సిబ్బంది మొత్తం విధులకు దుమ్మా కొడుతున్నారు వాస్తవానికి ఏ ప్రభుత్వ కార్యాలయమైన భోజన విరామానికి తాళాలు వేయకూడదు ఇది విధులలో నిర్లక్ష్యం వహించడమే పని వేళల్లో కార్యాలయానికి తాళం వేసి ఉండడంతో వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే రైతులు నిరాశతో వెను తిరుగుతున్నారు వ్యవసాయానికి సంబంధించి అన్నదాతలకు నిత్యం వ్యవసాయ అధికారులు అందుబాటులో ఉంటూ సూచనలు సందేహాలు ఇస్తూ రైతులకు తోడుగా ఉండాల్సిన వ్యవసాయ శాఖ అధికారి ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు పొడుస్తున్నాడని అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు కార్యాలయంలో పనిచేసే ఎంపీఈవోలు సైతం సక్రమంగా పనిచేయడం లేదన్న విమర్శలు కూడా జోరుగా ఉన్నాయి.

పాడిరైతులకు అండగా కెనరా బ్యాంక్ నిలుస్తాంది

కెనరా బ్యాంక్ రీజనల్ మేనేజర్ లారెన్స్

అనంతపురం రూరల్,నవంబర్30ప్రభాతవార్త

అనంత రూరల్ మండలం చియ్యేడు గ్రామ పంచాయితీలో గల పాడిరైతులకు కెనరా బ్యాంక్ అండగా నిలుస్తోందని కెనరా బ్యాంక్ రీజనల్ మేనేజర్ లారెన్స్ పేర్కొన్నారు.చియ్యేడు గ్రామంలోని పాడిరైతులకు గత పది రోజులుగా రూట్ సెట్ వారి సహయ సహకారంతో పశుగ్రాసంపై కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణా తరగతులు శనివారం ముగియడంతో ఈ ముగింపు కార్యక్రమానికి కెనరా బ్యాంక్ రీజనల్ మేనేజర్ లారెన్స్ హజరై పాడిరైతులకు రూ.60 లక్షల చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా కెనా బ్యాంక్ రీజనల్ మేనేజర్ లారెన్స్ మాట్లాడుతూ చియ్యేడు గ్రామంలోని పాడిరైతుల సంక్షేమం,అభివృద్ధికి కెనరా బ్యాంక్ బ్రాంచ్ నిరంతరం వారికి సహయ సహకారాలు అందించాడానికి ఎప్పుడు ముందు ఉంటుంటాందని ఈ అవకాశంను గ్రామంలోని పాడిరైతులందరు సద్వినియోగం చేసుకుంటే కెనరా బ్యాంక్ పాడిరైతులందరికి రుణాలు అందించడం జరుగుతుందన్నారు. నాబార్డ్ డిడిఎం అనురాధ మాట్లాడుతూ పాడిరైతుల అభివృద్ధి కోసం ఎఫ్‌పిఓ కొత్త రకం ఏఎంఐ స్కీం ఏసిఏబిసిను తీసుకురావడం జరిగిందని ఈ స్కీంను గ్రామంలోని ప్రతి పాడిరైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పాడిరైతులకు మంజూరైన చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలోరూట్ సెట్ డైరెక్టర్ విజయలక్ష్మి,చియ్యేడు కెనరా బ్యాంక్ మేనేజర్ చంద్రం, వెటర్నరీ డాక్టర్ శ్వేత,రూట్ సెట్ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

పాడిరైతులకు చెక్కులు అందజేస్తున్న దృశ్యం.

రాయదుర్గంకు వరాల జల్లు

మొదటిపేజి తరువాయి... నా జీవితం ధన్యమైందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 4,6,10,15వేల రూపాయల ప్రకారం ఫెన్షన్లు ఇస్తున్నామన్నారు. అలా ఇస్తున్న ప్రభుత్వం తమదేనని అన్నారు. ఏ రాష్ట్రంలో కూడా మన రాష్ట్రం ఇచ్చిన విధంగా పెన్షన్లు ఇవ్వడం లేదని పేర్కొన్నారు. అధికారంలోకి రాగానే ఉద్యోగుల మాధిరిగానే ప్రతి నెల ఒకటవతేదీనే పెన్షన్లు అందించే ఏర్పాటు చేశామని, ఒకటో తేదీ సెలవు దినం కావడంతో 30వ తేదీనే అందించామన్నారు. గతప్రభుత్వంలో అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేశారని, తవ్వినకొద్ది అప్పులు కనబడుతున్నాయన్నారు. తుంగభద్ర ఎగువ కాలువ ఆధునీకరణ పనులు పూర్తి చేస్తామన్నారు. రాయదుర్గం నియోజకవర్గంలో ప్రతిఇంటికి కొళ్ళాయిద్వారా సురక్షితమైన మంచినీరు అందిస్తామన్నారు. బొమ్మనహాళ్ లో 25వేల ఎకరాల్లో ఇసుక మేటలు, దిబ్బలు ఉన్నాయని, ప్రతి సంవత్సరం 60కిలోమీరు పెరుగుతుందని, ఇవి పెరగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నేమకల్లు ఆంజినేయస్వామి గోపురం అభివృద్ధికి సీజిఎఫ్ క్రింద రూ.3కోట్లు మంజూరుచేసి అభివృద్ధి చేస్తామన్నారు. పిల్లలు బాగా చదువుకుంటున్నారని, ఈ ప్రాంతానికి బీసీ రెసిడెన్సీయల్ పాఠశాల మంజూరు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. డి.హీరేహాళ్‌లో పర్కులేషన్ ట్యాంకులు ఏర్పాటు చేస్తామని, నేమకల్లు-డి.హీరేహాళ్ మధ్యలో ఒక పారిశ్రామిక కస్టర్ తయారు చేస్తామన్నారు. నేమకల్లును ఆదర్శగ్రామంలో రూపుదిద్దేందుకు అందుకు తగ్గ ప్రతిపాదనలు రూపొందించాలని కలెక్టర్‌ను ఆదేశించామన్నారు. గ్రామంలో అభివృద్ధిపై ప్రతి సంవత్సరం సమీక్షిస్తామన్నారు. ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు రాష్ట్ర ముఖ్యమంత్రివారి సతీమణి కలిసి ఉన్న చిత్రపటాన్ని అందించి శాలువతో ఘనంగా సత్కరించారు. ఎన్టీఆర్ భరోసా పథకం పెన్షన్ లబ్దిదారు రాలు బాగ్యమ్మ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవడానికి రూ.2లక్షల విలువచేసే చెక్కును ముఖ్యమంత్రి అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక, ప్రణిళిక వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, ఎంపి అంబికాలక్ష్మినారాయ, జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్, జిల్లా ఐఏఎస్ లబ్దిదారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.